


సంపుట : ౮.　　విక్రమ, జ్యేష్ఠము : జూన్, 1940.　　సంచిక : ౧౦.

'అడుగనే లేరు రాష్ట్రమ్ము'

సీ. వంశధారాభంగ భంగనాట్యమ్ములే గజపతీంద్రుల నాటి కదనశక్తి
గౌతమీ గంభీర గమన గుంఫితతాళగతులు చళుక్య విక్రమవిధమ్ము
కృష్ణతరంగిణీ నృత్యగీతా ప్రబంధము కాకతీయరౌద్ర ప్రశస్తి
తుంగభద్రా మహోత్తుంగ తరంగభంగిమ రాయసామ్రాజ్య సమరధాటి

గీ. పాడుచున్నవి వేయి సంవత్సరాలు
గడిచినా మాతృభక్తిని విడువలేక
జడము గంటెను జనులె ? నీ కొడుకులెల్ల
అడుగనే లేరు రాష్ట్రమ్ము నాంధ్రమాత !

[illegible]

రాజ్యశ్రీ

[వచనరూపకము - గతసంచిక తరువాయి.]

ఇందలి ప్రముఖ పాత్రలు :

రాజ్యశ్రీ - హర్షవర్ధనుని చెల్లెలు.
హర్షుడు - ప్రభాకరవర్ధనుని కొడుకు.
రాజ్యవర్ధనుడు - హర్షవర్ధనుని అన్న.
ప్రభాకరవర్ధనుడు - స్థానేశ్వరము రాజు.
బాణుడు - హర్షవర్ధనుని ఆస్థానకవి.

రచయిత :

చిరుమామిళ్ల శివరామకృష్ణప్రసాద్, బి.యే.

అం ౪ - రం ౧

(ఒక నిర్మలప్రదేశము, గుడారము, రాజ్యవర్ధనుడు వానిసమీపమున మిత్రుడు విజయసేనుడు. కొంచెమెడముగ వేరొకయోధుడు కూర్చుండియుందురు.)

రాజ్య :

విజయసేనా! ఎట్లో ఈశ్వరుని కటాక్షమున, రాజ్యశ్రీని రక్షించుకొన్నారము. హంతకుడగు దేవగుప్తుని పరిమార్చినారము. ఈనాటితో మనకు వలయు విశ్రాంతిచేకూరినది. తెల్లవారక పూర్వమే పయనమగుట మంచిది.

విజ :

రాజా! నీవు శూరుడవు. నీవు పట్టినది బంగారము కాకపోవునా? (ఆలోచించి) మనసేనలా ప్రస్తుతము చాలదూరమున విడసియున్నవి. మన మీయరణ్యమున నీ గుడారమునందుండుట మంచిదికాదు. సత్వరమే పయనమగుట మంచిది.

(ఇంతలో నొక భటుడు ప్రవేశించి నమస్కరించును.)

రాజ్య :

ఏమి?

భటు :

స్వామి! బంగాళదేశపురాజుగారట. పేరు శశాంకగుప్తుడట- తమ దర్శనమునకై వేచియున్నారు.

రాజ్య :

(ఆలోచనతో) విజయసేనా? ఈతడెవరు? వీనిని నీవెరిగియుందువా?

విజ :

(ఆలోచనతో) వీనిని నేనెరుగను- పేరు మాత్రము వినియున్నాను- మన మిత్రకోటిలోని వాడేనాయని యనుమానము!

రాజ్య :

ఎందుల కీ వెనుకముందులాట? ఇప్పు డీతనిని జూడకున్న నేమాయె?

విజ :

(భటునిజూచి) అట్లే వారికి తెలుపరాదా!

భటు :

చిత్తము. (నిష్క్రమించును)

రాజ్య :

ఈత డీరాత్రివేళ రావలసిన పని యేమి?

విజ :

అదియే విచిత్రముగ నున్నది!

రాజ్య :

వచ్చియుండిన నేమి మాటాడియుండునో? (భటుడు తిరిగి ప్రవేశించును.)

విజ :

ఏమి? మరల తిరిగి వచ్చితివి.

భటు :

(ఒక యుత్తరము నొసంగుచు) అయ్యా! ఈయుత్తరమును వారు తమ కొసంగ నాకిచ్చియున్నారు.

విజ :

ఏది ఇటిమ్ము. (తీసికొనును.)

రాజ్య :

విజయసేనా! నీవే దానిని చదువుము.

విజ :

అట్లే చేయుచున్నాను. (ఉత్తరమువిప్పి చదువును.) శ్రీ శ్రీ శ్రీ స్థానేశ్వరాస్థానాధిపతులైన రాజ్యవర్ధన మహారాజులుంగారి దివ్య సన్నిధానమునకు—

మహారాజా !

తమదర్శనము నభిలషించి వచ్చియున్నాను, తమ జనకులును, హూణహరిణ కేసరీ ఇత్యాది బిరుదాంకితులును, అయిన శ్రీ ప్రభాకర వర్ధన మహారాజుగారికి ఇదివరలో గల్గిన రుగ్మత కొరకు క్రొత్త యౌషధమును తమ యాస్థానమున తయారుచేయించినట్లు వినుకలి. దాని నత్యావసరముగ గోరి తమ దర్శనార్థమై స్వయముగ వచ్చివేచియున్నాడ.

ఇట్లు,

శశాంకగుప్త.

రాజ్య :

ఏదో పాపము ఆపదయందుండి వచ్చినట్లున్నది!

విజ :

ఒకపరి రానిండు, నేను తొలగి పోయెదను.

(నిష్క్రమించును.)

రాజ్య :

(భటునిజూచి) తీసికొనిరమ్ము

(భటు వేగి శశాంకునితోడి తెచ్చును.)

రాజ్య :

(కుర్చీచూపి) కూర్చుండుడు.

శశాం :

(నమస్కరించి) చిత్తము.

రాజ్య :

తమకు మేమిచ్చటున్నారమని ఎవరు చెప్పినారు.

శశాం :

(చిరునవ్వుతో) విచారింపగా తెలసినది. ప్రయాసతో ఎట్లోకను గొన్నాను.

రాజ్య :

తమరు ఔషధమును కోరివచ్చిన స్థానేశ్వరమునందలి మాసోదరుని కడకే ఏగియుండిన మీకది లభియించి యుండెడిది.

శశాం :

ఇచ్చట లభియింపదా?

రాజ్య :

దానిని నే గొనిరాలేదు.

శశాం :

(నర్మముగ) యుద్ధమొనరింప వచ్చినవారికి ఔషధములతో పని యుండునా?

రాజ్య :

అట్లు తెలిసియుండియే ఇట్లే లవచ్చితిరి?

శశాం :

రాకూడదా?

రాజ్య :

అది మీరే యోచించుకొన వలయును.

శశాం :

తమకు యోచనాశక్తి శూన్యమా?

రాజ్య :

నీపలుకులు సరళముగ లేవు! అది గౌరవమగు విషయము కానేరదు.

శశాం :

ఇచ్చట గౌరవముతో పని యేమి!

రాజ్య :

(కోపముతో) నీచుడా! కపటరూపమున వచ్చితివా? నీవు శత్రుకోటిలోని వాడవని నేనెరుంగకపో ....

శశాం :

ఓరీ! ఇప్పటికైన తెలసికొనుము.

(పరుగునలేచి, రాజ్యవర్ధనుని పైబడి పొడచి పారిపోవును. రాజ్యవర్ధను డొరగిపోవును. లోనుండి విజయసేనుడు 'నిలువుము. నిలువుముపందా!' అని కేకలు వేయుచువచ్చునప్పటికే వేరొకదిక్కు పరుగిడును. పరుగిడునపుడు కత్తి, తలపాగ క్రిందపడును. అట్లే పరుగున నిష్క్రమించును- కల్లోలము—)

—తెర—

—సశేషము.

ఇంత సేపటికి కూడా నిన్ను నీవు రక్షించుకోలేక పోయావు, ఇక

పులితోకతో

వెనుకటి కథ

విఠ్ఠలూ, చౌదరి, సోమనాథ ముల సంభాషణ విదేశీకుక్కల మీదకు పోయింది. సీమకుక్కలు మంచివి అంటాడు సోమనాథం. విఠలు మనదేశపు కుక్కలూ వానికి తీసిపోవని అంటాడు. అందుకు నిదర్శనంగా అడ్డతీగలలోని వెంకన్నతాతకుక్క సంగతి చెబుతాడు. వెంకన్నతాత తనకుక్కతో వేటకువెళ్ళి పులిపిల్లలకోసమని ఒక గోతిలోకి దిగుతాడు. బయటికివచ్చే దారి కనిపించదు. ఇంతలో పులివస్తుంది. అప్పుడు అతని కుక్క - భైరవుడు-పులిని గారించి రెండుమూడు సారులు దూరంగా తీసుకుపోతుంది. తరువాత,.....

ఇక చదవండి

తరువాత చాలసేపటివరకు ఏమీ వినిపించలేదు-

ఒక ముప్పావుఘంటో ఘంటో అయిఉంటుందప్పటికి. ఒక జంతువు మహావేగంతో నావేపుకి పరుగెత్తుకొస్తున్నట్టనిపించింది. మా భైరవుడో మరి పులో- మొదటొచ్చేవాడు మా భైరవుడే కావాలి. పైగా మా భైరవుడిపరుగు నాకానవాలేగా- నాఊహా సరయింది. నాభైరవుడే. అలసిపోయి సొలసిపోయి- నాలుక బయటికి వేళ్లాడవేసి. చొంగకారుస్తూ, ఎగశ్వాసతో ఎగిసిపడుతూ నాభైరవుడే గోతిలోకి తొంగిచూశాడు. పాపం ఏదన్నా ప్రయత్నంలో బయటబడే పంథాలో ఉన్నానేమోనని.

కాని నన్నుచూచి నాపూర్తైన అసహాయస్థితి చూచి ఒక్కసారి క్రుంగిపోయాడు భైరవుడు. ఆకళ్ళల్లో గాఢమైన నిరాశ!

ఇంతట్లో పులి గాండ్రు మన్న శబ్దం వినపడ్డది. ఇదంతా ఒకటి రెండు నిముషాల వ్యవధిలోనే.

ఆశబ్దం వినేసరికల్లా మళ్ళీ మా భైరవుడు దెబ్బతిన్న త్రాచు లేచినంత ఉద్రేకంతో లేచాడు. ఉన్న బలమంతా పోగుచేసుకుని. మళ్లా ఒక్క మొరుగుమొరిగి. ఒక్క దూకుదూకాడు పులివైపుకి.

మళ్ళీ మొదటిలాగే ముందు మా భైరవుడు- వెనక పులి- అంగలేసుకుంటూ- ఉరక లేసుకుంటూ- అడివంతా కలయదొక్కుకుంటూ మహావేగంతో పరుగెత్తుకుంటూనూ.

నన్ను రక్షించడం-పులిబారిపడకుండా కాపాడ్డమే-భైరవుడి ఏకాగ్రచింత. మా భైరవుణ్ణి- తనపిల్లలకి హానిచెయ్యడాని కొచ్చాడని తననుకుంటూ ఉన్న భైరవుణ్ణి- చీల్చి చెండాడ్డమే పులి తదేకదీక్ష.

ఏ అదృష్టమో- ఏపూర్వపుణ్యమో పులి యింతవరకు గోతివైపు

ఒక్కసారిగా, ఒక్క ఉదుటు చేతులతోటి ఆతోకను గట్టిగా నా తెగించిన ప్రాణి ఎంతబలం తెచ్చుకున్నాను. అంతే ఉత్తరక్షణం దానితో పట్టూడి భూమ్మీదపడడం. దిగజారి పడిపోయినట్టవడం మాత్రం

చూడలేదు. గోతిలో మానవుణ్ణి పసికట్టలేదు- పులికళ్లల్లో భైరవుడే పాపి- తనబిడ్డల్ని తనకి దూరం చెయ్యడాని కొచ్చిన మహాపాపి. అందుకే ఆదృష్టి భైరవుడిమీద అలా కేంద్రీకృతమైపోయింది.

ఏ ఖర్మవశాత్తో ఒక్కసారి ఆ దృష్టి ఈగోతిమీద పడితే మరుక్షణంలో భైరవుడియజమాని యముడికి అతిథి.

రెండోసారి తిరిగి తిరిగి పరుగెత్తి పరుగెత్తి భైరవుడు మళ్ళీ తొంగిచూశాడు పులిని తప్పించుకొచ్చి- మరొక అరగంట,ముప్పావుగంటకు నాస్థితిలో ఏమన్నా మార్పున్నదేమోనని.

ఈసారి భైరవుడు విపరీతంగా అలిసిపోయ్యాడు. చొంగ ఊరికారుతూఉంది. అర్థముగు నాలుక బయటికొచ్చేసింది. ఎగశ్వాస ఎత్తి

పైని నేను యేమీ చెయ్యలేనేమో అన్నట్టు ఒక చూపు చూశాడు.

గోతి బయటికి

తో, ఒక్క పట్టుతో ఆ రెండు
బలం అంతటితోటి ప్రాణానికి
కోగలదో అంత బలంతోటీ పట్టే
లో గాలిలో ఒక చక్రం కొట్టడం-
ఈజీవం యీగుండె గబుక్కున
లీలగా జ్ఞాపకంవుంది.

పడేస్తూంది- నా ఎప్పటి నిస్సహాయస్థితి చూసి చాలా దిగాలు పడ్డాడు- ఇంతసేపటిగ్గూడా నిన్ను నీవురక్షించుకోలేక పొయ్యావే అన్నట్టు, నేనిక అలసిపొయ్యాను- పూర్తిగా అలసిపొయ్యాను-ఇకపైని ఏమీచెయ్యలేనేమో అన్నట్టు ఒక్కచూపు చూశాడు నావైపు-
ఎంతభైరవుడయితే మాత్రం.
ని ప్రాణాలకి తెగించి అలా
కగలడు, అవి కండరాలూ,
గా- ఇనపముక్కలు ఉ
గా !
పూర్తిగా నిరాశ
ఏదో మాభైరవుడు
ఎబొయ్యేవాడికి చింతామణి
పోసినట్టు ఒకటిరెండు ఘంటలు నా ప్రాణాలు నిలిపాడేగాని ఇపుడైనా ఇంకోక్షణానికైనా చావు తప్పదని నిశ్చయించు[illegible]కున్నాను.

ఇంతలో పులి మళ్ళీ గాండ్రుమన్నది మావైపు కొస్తూను. మళ్ళీ అంత బలహీనస్థితిలోను- అంత అలసటలోను గూడా లేని బలమంతా తెచ్చుకుని మాభైరవుడు ఒక్క మొరుగు మొరిగి పరిగెట్టడం వినబడింది పులిమీదకి- నువ్వు నాశవంమీదినుంచి గాని నాయజమానుణ్ణంటలే వన్నట్టుగాను. తాను ముందూ, నేను వెనకా నా యమలోకయాత్రకి గూడాను వేటలోలాగే. లేకపోతే యింత అశక్తతలో, ఇంత అలయికలో మళ్ళీ ఎదుర్కోవడమేమిటి- పరుగెడదాంరా అని పందెమెయ్యడమేమిటి- పులితో, ఏమయితేనేం? దూకాడు మొరుగుతూను పులివైపుకి.

కాని పులి వెంట బడ్డట్టు లేదు ఈసారి. నే తలుస్తాను బహుశ పులి గూడా బాగా అలిసిపోయిందేమో- మా భైరవుడికంటే గూడాను- అందులో యీనిఉన్నదేమో జవసత్వాలు, రక్తబలం చాలా తగ్గి ఉండాలి. లేకపోతే మళ్ళీ వెంబడించదూ మాభైరవుణ్ణి.

అలాచెయికుండా పులి నాగోతివైపుకే నడుస్తూ వస్తున్నట్టుంది ఆపై ఎండుటాకుల మరమరధ్వనిని బట్టిచూస్తేను.

కాని మాభైరవుడింకా మొరుగుతూనే ఉన్నాడు. బహుశ పులిని తప్పించుకుని పులివెనకాతలబడి ఉండాలె. కాని పులిమాత్రం వెంటబడకుండా గుర్రుగుర్రుమని కాండ్రించినట్టు వినబడుతూ ఉంది.

మాభైరవుడు ఆపులిదృష్టి నామీద పడకుండా ఉండడానికి దాని వెనకబడి వేధిస్తూఉంటే పులిఅటు వెంట దరమడానికి ఓపికాలేక, ఇటు భైరవుడిబాధ పడనూలేక కసురుకుంటూ గుర్రని మూల్గుకుంటూన్నట్టనిపించింది నాకు.

పులి మరీ దగ్గరసా గోతినిసమీపిస్తున్నప్పుడు మాభైరవుడు పులిమీద కలియబడతాడా అన్నట్టు మరీ గట్టిగా మొరగడం టూకాయించినట్టు వినబడ్డది. నిజంగా కలియబడితే పాపం మాభైరవు డేపాటి? ఒకక్షణంలో చీల్చి పారెయ్యగలదు పులి. దాంతో- అతడి అంత్యంతో- నాబ్రతుకుగూడా సరి.

ఇదంతా ఊహించిందనుకుంటాను ఆనోరులేని తిర్యగ్జంతువు- ఏదైతేనేం? మాభైరవుడి అవస్థతో పాటు నాకూ ఏరక్షకుడో చక్రం అడ్డేస్తూఉన్నాడు. నా ఆడదాని మెళ్లో పసుబ్బొందు తాడు బలమే

కథకుడు:

కోరుకొండ సత్యనారాయణ, బి.ఏ.,బి.ఎల్.

దో నాకూ ఆపులికోరలకీ అడ్డొస్తూంది.

ఇంతకీ ఆగోతిఒడ్డుకొచ్చిగూడా పులి దృష్టి నాపైన పడలేదు– నా పసిగూడా దానికి తగిలినట్టులేదు– ఆనిస్సత్తువలోనూ, ఆయాసంలో నున్నూ.

మాభైరవు డింకా పులివెనకాలపడి పీకుతూనే ఉన్నాడు. మొరుగుతూనే ఉన్నాడు.

అందుతో పులి గోతిదగ్గరకొచ్చిగూడా ఏమనుకుందో మరి గోతిలోకి ఉరక్కుండా మొగం అటువైపు పృష్ఠభాగం గోతివైపుకి పెట్టి తిరిగింది– అలా తిరిగి. కాస్సేపు సేదదీర్చుకుని కుక్కపని పట్టేద్దామనుకుందో ఏమో మరి అలానే వెనకాళ్ళమీద నిలువునా కూచుని ముందరికాళ్లుభూమిమీద ఆనించింది.

దానితోక– బాగా నామూరని 2. లేక 2½ మూరలుంటుంది. గోతిలోకి వేలాడుతూఉంది పొడుగ్గాను– ఆగోతినే అంటిపెట్టుకుని. ఈపులి, గోడఅంచున ఈతోకఇంతసన్నిహితంలో దానిసాన్నిధ్యం నన్ను నిర్జీవప్రతిమని చేశేసి ఉంటాయి. లోపల వెలుపలాఅంతా శూన్యంతప్ప వేరేమీ కనబడ్డంలేదు.

కాని యింకా ప్రాణం ఉండడంచేత– ఆప్రాణంమీద తీపిచేత అప్పుడప్పుడు చైతన్యం కలుగుతూ ఉంది. కాస్త ఊహ, ఆలోచన తిరిగి బుర్రలో ప్రవేశిస్తున్నాయి. పులికెదురువైపుంటే పులికంట ప్రథమంలోనే పడడాని కవకాశ ముంటుందని నెమ్మదిగా ప్రాకుతూ వచ్చి దానితోక వ్రేలాడుతూఉన్న గోడకే జేరబడి కూచున్నాను.

ఇంకా ఎన్నిఘడియలు మనకీ ప్రపంచంలో ప్రాప్తో తెలియదు. పులిబుద్ధిమీద, దైవచిత్తంమీద అధారపడిఉంది ఆవిషయం. కోట భేదించి గడియకో, అరగడియకో శత్రువులు కోటలో ప్రవేశించబోతారనగా కోటలోని సేనానాయకుడిలాఉంది నాస్థితి.

ఇలా అనుకుంటూ ఒక్కసారి పైకిచూచాను. మృత్యుదేవతలాగా పులీ– మృత్యుపాశంలాగా తోకాను. పులితోక నానెత్తిమీద వ్రేలాడుతూవుంది.

అలాఅలా చూస్తూఉండగానే– అలా ఆలోచిస్తూ ఉండగానే. ఒక్కమెరుపు మెరిసినట్టయింది నాబుర్రలో. ఇంతసేపూ మృత్యుపాశంలాగు కనపడ్డ ఆతోకలోనే మృత్యురక్షణ సూత్రం కనపడజొచ్చింది. దాంతో ఒకఆశ, ఒక ఆనందం పుట్టుకొచ్చాయి. తిరిగి చైతన్యం కలగజొచ్చింది. నామనస్సులో నేనేఉత్సాహంకొద్దీగంతులేయ జొచ్చాను. ఈసాధనం తప్పితే ఇక సాధనంలేదనుకున్నాను.

ఏమిటంటారా అది? ఇక ఈ ప్రాణం ఎటూ పోనిశ్చయించుకున్నదేగదా. ఇలా చేసిచూద్దాం– పులి సాధారణంగా చాలా జవలాఘవాలున్న జంతువంటారుగదా. ఒక ఆంబోతును నోట కరచుకుని 15, 20 గజాల ఎత్తు ఆవరణాలు దూకేస్తుందంటారు గదా. అలాంటప్పుడు ఈపులి ఆంబోతులో అరోవంతన్నా ఉండని ఈ మానవుణ్ణి 5, 6 గజాలుగూడా ఉండని ఈగోతిలోనుంచి ఈడ్చి బయట పారెయ్యలేదా.

సరే ఈడ్చిపారేస్తుందనుకో అసలు నువ్వేలాగు ఈడ్పించుకుంటావు? అలా ఈడ్చెయ్యడంలో నిన్ను పులి చంపెయ్యదా అన్న సందేహంరావచ్చు. దానికే మరి ఈతోక ఆధారం. ఆతోకని ఒకేసారిగా గట్టిగా రెండుచేతులుతోటి పట్టేసుకుంటే ఉలిక్కిపడి ఒక్కగెంతు గెంతడం. ఒక్క ఎగురు ఎగరడంతప్పపులికిగత్యంతరంలేదు.

ఇక పైనిపడ్డ తరువాతా? క్రింద భైరవుడున్నాడు, పైన భగవంతుడున్నాడు, నడుమ నన్నింతసేపు ప్రాణంతో ఉంచిన నావిధి ఉంది.

ఇంతచేసిన భైరవుడు– ఇంత బుద్ధిసూక్ష్మతతో వర్తించిన భైరవుడు ఇది అర్థం చేసుకుని నేనుపైని పడీపడ్డంతోటే పులిని ఆకరి
న్ను వెంటదరిమేటట్టు చే

ఇంతకీ ఇది అతిస
కాని గత్యంతరం లే
ఉన్న నిర్వ్యాపార పై
ఇలా ప్రయత్నించి చావడ
గాదూ? మానవప్రాణి కిది లక్ష
గాదూ.

ఇలా నిశ్చయించుకుని ఆప్రయత్నంలోకి దిగాను. మనం లేచి నిలవబడితే గూడా ఈతోక అ

దుతుందా, అందదా అని మొదట భయం కలిగింది. శబ్దం అవకుండాను ఉంటుంది. కొంచెం ఎత్తుగాను ఉంటుందని నడుముకుగట్టిన కండువా మడతబెట్టి అక్కడవేసి దానిపైని చీమచిటుక్కన్నంత శబ్దం కూడా చెయ్యకుండా నిలబడ్డాను.

ఇంతసేపూ పులి పాపం తనఒళ్లు నాక్కుంటూ, శుభ్రంచేసుకుంటూ, అలసట తీర్చుకుంటూ కూర్చుంది.

మా భైరవుడుగూడా దానికి ఎదురుగా కాస్తదూరంలో ఎక్కడో తనుగూడా అలసట తీర్చుకుంటూ కూర్చునిఉండాలనుకున్నాను.

ఇలా నిలబడి చేతులు పైకి జాచి కొలత జూచుకున్నాను అంతుందో, అందదో అని. నాచేతులతో పట్టుకోగా ఇంకా బెత్తెడు తోక దిగడుతుంది క్రిందికి. బ్రతుకు జీవుడా, ఇందులోనైనా నా ఆశాభంగం కాలేదనుకుని. మళ్ళీచేతులు దించేశాను.

అలాదించేసి మనస్సుకు ధైర్యం కుని, ఒంట్లో బలం తెచ్చు న్మదిగా చేతులు పైకె గా ఎత్తి, తోకపట్టుకునే క కిటువై పోకచెయ్యి రెయ్యి పెట్టి, అతి గా ఊపిరన్నా గట్టిగా పీల్చ ండా రెండుచేతులు తోకకు దగ్గరగా దగ్గరగా ఇటొక బెత్తెడు అటొక బెత్తెడువరకు పోనిచ్చాను.

ఏమాత్రం సడిఐనా ఈ ఆఖరాశగూడా ఆఖరై పోతుంది. అంచేత ఉచ్ఛ్వాసనిశ్వాసాలుగూడా ఆపక్క నిమిషం ఆపేసి 'పాదద్వంద్వము నేలమోపి, పవనున్ బంధించి' అన్న పోతన్నగారి పద్యంలోలాగు అతినిశ్చలంగా నిలబడిపోయాను.

అలా ఒక్కక్షణం. అంతే. మరుక్షణం ఒక్కేసారిగా, ఒక్క ఉదుటుతో, ఒక్క పట్టుతో ఆరెండు చేతులతోటి ఆతోకను గట్టిగా, నాబలం అంతటితోటీ- ప్రాణానికి తెగించిన ప్రాణి ఎంతబలం తెచ్చుకోగలదో అంత బలంతోటీ- పట్టేసుకున్నాను.

అంతే. ఆఉత్తరక్షణం. గాలిలో ఒకచక్రం కొట్టడం- దానితో పట్టూడి భూమ్మీద దబ్బునపడడం. ఈజీవం ఈగుండె గుబుక్కున దిగజారి పడిపోయినట్టవడం మాత్రం లీలగా జ్ఞాపకముంది-కలలోలాగు.

తరువాత ఏంజరిగిందోమాత్రం తెలియదు. ఆపడ్డంతో ఏ కళ్లు చీకట్లుగమ్మినయి. చెవులు గళ్ళడినయి. ఒళ్లు వశందప్పిపోయింది- బాహ్యప్రపంచస్మృతి పోయింది మళ్ళీ నేను కళ్ళువిప్పి చూసేసరికి. అప్పటి కెంతయి ఉంటుందో? బహుశ ఒక 20, 30 నిముషాలుఐవుండొచ్చు. అలా కళ్ళువిప్పి జరిగినవన్నీ స్మృతిపథానికి తెచ్చుకుని బాహ్యలోకంలోకి వచ్చేటప్పటికి దూరాన్ని అతిదూరాన్ని మళ్ళీ రెండు జంతువులు ఒకదానివెనక ఒకటి పరుగెడుతూ ఉన్న శబ్దం. ఆహా! భైరవుడు, నాభైరవుడు తనకార్యం, తననాటకభాగం నాఊహకు సరిగా ఒక్కత్రుటిలో అర్థం చేసుకుని ఎంత శీఘ్రంగా, ఎంత చక్కగా, ఎంత నేర్పుగా నెరవేర్చాడు? ఆభైరవుడు ఒక్క లిప్త ఆలస్యంచేస్తే, ఆపులి ఒక్కగుక్క తిప్పుకుని వెనక్కిచూస్తే గోతిలో నాకు కావలసినపని గోతిఈవతల జరిగివుండును.

పులి అలా గెంతి నేను క్రింద పడేసరికి భైరవుడది వెంటనే గ్రహించి పులి కొక్క క్షణం వ్యవధ కూడా యివ్వకుండా ఎదురొక్కని పులిదృష్టిని, పులి ఆగ్రహాన్ని తన మీదికి తిప్పుకుని పులివెంటబడితే తను పరుగెత్తుతూవుండి ఉండాలి.

నేనున్న తలంపే దానికి లేకపోవడంవల్ల, పులిగూడా కేవలం జంతువుకావడంవల్ల -తన్నిలా పట్టుకున్నది ఎదుటనున్న భైరవుడేననే మిథ్యాతలంపుకు లోనై అంతలో ఎదురొక్కన్న భైరవుణ్ణి. చీల్చి పారెయ్యాలని వెంటబడి ఉంటుంది, నేను లేచి తేరుకుని ఏదో సురక్షితమైన స్థలం చేరుకునేవరకూ భైరవుడిలా పులిని తిప్పలుపెడుతూ ఉన్నాడు.

మరి వెంకన్నతాతను రక్షింపగలుగుతుందా? యీసారి పులి వచ్చేటప్పటికి వెంకన్నతాత తుపాకి చేతపట్టి సిద్ధంగా వుంటాడా? వెంకన్నతాతను పులి చంపుతుందా? పులిని వెంకన్నతాత చంపుతాడా? ఇంతకూ గోతిలోని పులిపిల్లల సంగతి ఏమౌతుంది? - ఈప్రశ్నలకు సమాధానమిచ్చే సమగ్ర కథా వృత్తాంతం పైమాసపుసంచికలో.

పళ్లూ, కూరగాయలు తినడం వల్ల మనకు ప్రొటీనులు, కార్బొహైడ్రేట్లు, కొవ్వుపదార్థాలు అంతగా లభ్యంకావు. ఐనా పళ్లూ, కూరగాయలుకూడా మన శరీరపోషణానికి అత్యవసరమైనవి. ఏమంటే వానిలో విటమినులు, లోహాలు హెచ్చుగా వున్నాయి. ఇట్లని (Tit-Bits) పత్రికలలో డాక్టర్ యం. మెన్‌జీస్ కాంప్‌బెల్ వ్రాస్తున్నాడు. అతడు కొన్నిపళ్లలోని, కూరలలోని విటమినుల, లోహాల వివరాలు ఇట్లా తెలుపుతున్నాడు:

ఆరోగ్యవిజ్ఞానము

సీమ రేగుపండ్లలో

ఎ. బి. సి. విటమినులు వున్నాయి.

రాగి, పొటాష్, ఇనుము, భాస్వరము, మాలిక్‌యాసిడ్ వున్నాయి.

మంచివిలువగల ఆహారపదార్థం.

సీమరేగుపళ్లు జఠరరసాన్ని బాగా స్రవింపచేస్తాయి. ఊపిరితిత్తులకు, యకృత్‌కు, మూత్రపిండానికి చురుకును పుట్టిస్తాయి. అవి రసాయనకరాలు. మలబద్ధాన్ని పోకారుస్తాయి. రక్తశుద్ధి చేస్తాయి.

నారింజపండ్లలో

సి విటమినులు విస్తరించివున్నాయి.

సున్నము, ఫాస్ఫేట్‌లుకూడా వున్నాయి.

జీర్ణశక్తిని పెంపొందిస్తాయి. కొద్దిగా విరేచనకారకగుణంకలవి. రక్తశుద్ధి చేస్తాయి. కీళ్ళవాతము, పయోరియా అనే పళ్ళజబ్బురాకుండా నిరోధిస్తాయి. జలుబును రాకుండాచేస్తాయి. వచ్చిన జలుబుని నయంచేస్తాయి. కొవ్వును ఎంత మాత్రం కలిగించవు.

తిన్నవెంటనే నూతనశక్తిని ప్రసాదిస్తాయి. మనస్సుతో పరిశ్రమచేసేవారికి అమూల్యమైనవి.

ద్రాక్షపండ్లలో

ఎ. బి. సి. విటమిన్‌లువున్నాయి. అందులో సి విటమిన్‌లు మరీహెచ్చు.

పొటాష్, రాగి, ఇనుములోహాలు ఈపండ్లలోవున్నాయి.

ఈపళ్లు ఆకలినిపుట్టిస్తాయి. అన్నాశయసంబంధమైన రసంయొక్క ఉత్పత్తికి చురుకుపుట్టిస్తాయి. మలబద్ధంగా వున్నప్పుడు, జ్వరంగావున్నప్పుడు రోగులకు డాక్టర్లు వీనిని వాడతారు. మనిషి వుండవలసిన తూకంకంటె హెచ్చుతూకంవుంటే ఆతూకాన్ని తగ్గించేటందుకు ద్రాక్షపళ్లు ఉపయోగిస్తారు.

నిమ్మపళ్ళలో

ఎ. బి. సి విటమినులుబాగా విస్తరించివున్నాయి.

సున్నము, పొటాష్‌కూడావున్నాయి.

కీళ్ళనొప్పుల్ని, జ్వరపునలతగా వుండడాన్ని, పైత్యవికారాన్ని పోగొడుతాయి. దాహతాపాన్ని పోకార్చడంలో అద్వితీయమైనవి. పుక్కిలించి వుమ్మడానికి, నోరుశుభ్రపరచడానికి వీనిరసం అతిప్రశస్తమైంది.

బేరీపండ్లలో

బి. సి. విటమినులువున్నాయి. (వీనిని ఇంగ్లీషులో Pears అంటారు.)

వీనిలోవున్న లోహాలు పొటాష్, సున్నము.

రక్తహీనతలో ముఖ్యంగా తినదగినవి. మలబద్ధాన్ని, వాతరోగాన్ని పోగొడతాయి. కాని ఇవి సీమరేగుపండ్లంత సులభంగా జీర్ణంకావు.

స్ట్రాబెర్రీలలో

సి విటమిన్, ఇనుములోహం అతి విస్తారంగా వున్నాయి.

అరటిపండ్లలో

ఎ. బి. సి విటమినులువున్నాయి.

సున్నము, మగ్నీషియమ్, ఫాస్ఫరస్, గంధకం, ఇనుము, రాగి వున్నాయి.

అన్నిఆహారాలకంటె పుష్టిని ఈయడంలో ఇవి చాలా ముఖ్యమైనవి. కొద్ది విరేచనకరగుణంకలవి. రక్తంయొక్క మంచిగుణాన్ని పెంపొందిస్తాయి
త్వరగాను, సులభంగాను జీ
ణంకలవేఐనా బాగా నమిలి
చిది. పాలతో అరటిపళ
అది సమగ్రమైన ఆహా

అత్తిపండ్లలో

బి విటమిన్‌లు బాగావున్నాయి.

పొటాష్, సోడియం, సున్నము, ఫాస్ఫరస్, మెగ్నీషియమ్ ఇందులోని లోహాలు. పంచదారపాలు హెచ్చు. కాబట్టే శక్తిని ఇవ్వడంలో అమూల్యమైనవి. గుండెని సౌమ్యపర్చుస్తాయి. విరేచనం

చేస్తాయి. యకృత్ జబ్బులలో ఈఫలాలు మిగుల పథ్యకరమైనవి.

సీమవంకాయల్లో

అన్ని విటమిన్‌లు మిక్కిలి విస్తరించివున్నాయి.

సున్నము, ఫోస్ఫరస్, ఇనుము లోహాలుకలవు.

రక్తాన్ని శుద్ధచేస్తాయి. మూత్రపిండానికి చురుకు కలిగిస్తాయి. మూత్రపిండ సంబంధమైన వ్యాధుల్లో, ఆహారపుష్టిలేమివలన కలిగే నీరసాల్లో, రికెట్ రోగంలో సీమవంకాయలు మంచిపథ్యకారులు. డయబెటిస్ అనే మధుమేహరోగులు దీనిని విరివిగా, నిరభ్యంతరంగా వాడవచ్చును.

బంగాళాదుంపల్లో

దుంపకూరల్లో అత్యుత్తమమైనవి.

ఎ. బి. స విటమిన్‌లుకలవు.

సోడా, పొటాష్, ఇనుము, పిండిపదార్థముకలవు. రక్తహీనత, ముఖంమీద మకిలిచేరడం, కీళ్ళవాతము మొదలయిన జబ్బుల్లో బంగాళాదుంపలు బాగా పథ్యకరమైనవి.

స్పెయినాక్ అనేబచ్చలికూరలో

సున్నము జాస్తిగా

ఎ కూడ విస్తరించివుంది.

లు కొద్దిగా వున్నాయి.

ృద్ధికి ఇది పెట్టింది

ంలోని దుష్టపదార్థాల్ని తొలగించడంలో ఇది సాటిలేనిది.

సేలరీ అనేకూరలో

సున్నము, ఇనుము, సోడా, పొటాష్, రాగి లోహాలు వున్నాయి.

విటమిన్ బి కూడావుంది. కీళ్ళవాతరోగులకు ఇది మిక్కిలి హితకరమైంది. ముఖ్యంగా అట్టిరోగులు దీనిని అపక్వస్థితిలో సేవించాలి.

కాబేజి

సి విటమిన్‌లు హెచ్చుగావున్నాయి.

గంధకము, సున్నము, ఫోస్ఫరస్, ఇనుము లోహాలువున్నాయి.

చర్మానికి మేలుచేయును. మలబద్ధాన్ని పోగొడుతుంది.

నీరుల్లిపాయలలో

ఎ. బి. సి. విటమిన్‌లువున్నాయి.

పొటాష్, సున్నము, ఇనుము, రాగి, గంధకము మొదలైన లోహాలుకలవు.

దగ్గున్ని, రొంపన్ని, రొమ్ముపడిశాన్ని, మలబద్ధాన్ని పోగొడతాయి. మూత్రపిండానికి చురుకుపుట్టిస్తాయి.

పచ్చిబటానీలలో

ఎ. బి. సి. విటమిన్‌లువున్నాయి.

పొటాష్, రాగి, మెగ్నీషియం లోహాలుకలవు.

టర్నిప్పులలో

విటమిన్‌లు లేనేలేవు. కాని సోడా, పొటాష్, మెగ్నీషియం లోహాలుకలవు.

లెట్యూస్‌లో

ఇనుము, సున్నము, పొటాష్‌లు వున్నాయి.

ఎ. సి. విటమిన్‌లు వున్నాయి.

లోపలిఆకులకంటె పైఆకులు ప్రశస్తతరాలు. ఏమంటే లోపలిఆకులకంటె పైఆకులకు సూర్యరశ్మి, గాలి బాగా తగులుతాయి. శరీరాంతర్భాగాన్ని పరిశుభ్రపరచడంలో లెట్యూస్ అద్భుతమైంది.

కారట్లలో

ఎ.సి. విటమిన్‌లు దండిగా వున్నాయి.

సున్నము, పోస్ఫరస్, ఇనుము, పొటాష్‌లు వున్నాయి.

రక్తహీనతలో, అంటు వ్యాధులలో మంచిపథ్యకారి.

'ఇట్లా తప్పించుకుపోయింది' అంటూ మిహారున్నిసా

లోకకాంతి :

౧

పువ్వువలె అంతలో వికసించి అంతలో పరిమళించి రాలిపోవడానికి ఉద్దిష్టమైనది కాబోలు!

కొవ్వువత్తి దీపంవలె అంతలో వెలిగి అంతలో చలించి ఆరిపోవడానికి ఉద్దిష్టమైనది కాబోలు!

అనార్కాలి సంగతి అందరూ మరిచిపోయారు.

ఆమెను మోహించిన జహంగీరుకూడా అమెను మరిచిపోయాడు. అనార్కాలీని మరపించే అందకత్తె అనంతరకాలంలో అతనికి దొరికింది. ఆమె పేరు నూర్జహాన్. నూర్జహాన్ అంటే లోకకాంతిఅని అర్థం.

లోకకాంతి ఐన నూర్జహాన్ ముందర కొవ్వువత్తిదీపపుకాంతిఐన అనార్కాలి జ్ఞాపకంవుంటుందా?

కాని ఒక సంగతి:

అనార్కాలి బాల్యచరిత్రా, నూర్జహాన్ బాల్యచరిత్రా కొంతవరకు జతపడుతున్నాయి.

౨

అనార్కాలికి బాల్యంలో నాదిరా అనిపేరు. నూర్జహాన్‌కు బాల్యంలో మిహారున్నిసా అని పేరు.

నాదిరావలెనే మిహారున్నిసాకూడా చిన్నతనంలో పారశీకదేశాన్నుంచే ఇండియాకు వచ్చింది.

నాదిరా పుట్టాక ఆమె తండ్రి పారశీకదేశాన్నుండి పారివచ్చాడు. మిహారున్నిసా పుట్టకపూర్వమే ఆమె తండ్రి అసఫ్‌ఖాన్ పారశీకదేశాన్ని వీడాడు.

మిహారున్నిసా తలిదండ్రులు నాటి పారశీకప్రభువు కోపానికి గురి ఐనారు. కాగా అచ్చటినుంచి పలాయనం చిత్తగించారు.

ఎడారిమధ్యలో మిహారున్నిసా పుట్టింది. ఆసమయంలో ఆమెతల్లికి ఉపచరించడానికి మంత్రసాని ఐనా లేదు.

మిహారున్నిసా తల్లిదండ్రులు దినాలుగా తిండి లేకుండా వుండడంచేత నడవలేని నీరసస్థితిలో వున్నారు. ఆస్థితిలో వారికి ఆబిడ్డ ఎందుకు? ఆబిడ్డను అక్కడ వదిలివేయడానికే వారు నిశ్చయించారు.

ఒకచెట్టుకొమ్మకు గుడ్డ ఉయ్యాలవేశారు. ఆబిడ్డను అందులో పడుకోపెట్టారు. వారు ప్రయాణమై కొన్నిఅడుగులు ముందుకు వేశారు.

౩

కాని కన్నపేగును ఆవిధంగా విడిచిపోవడానికి వాళ్ళకు కాళ్లు రాలేదు. ఆనెత్తురుకందును ఒంటరిగా విడిచిపెట్టి మృత్యుదేవతకు బలి ఈయడంకంటె తాముకూడా ఆమెతోపాటే చనిపోవడమే ధర్మమని వారికి తోచింది.

కాగా వారు తిరిగి వచ్చారు. వచ్చిచూసేసరికి ఆబాలికను ఒక పాము చుట్టుకొనివుంది. మనుష్యులరాకసవ్వడి విని ఆపాము నెమ్మదిగా తప్పుకుని కింద పడింది.

అసఫ్‌ఖాన్ తన కత్తితో అప్పుడు ఆ పామును రెండుగా నరికివేశాడు.

నకనకమనే ఆకలితో ఆతల్లి, ఆతండ్రి, ఆబిడ్డ అక్కడే పడివున్నారు.

ఇంతలో అక్కడికి ఒంటెల మీద ఒక వర్తకుడు వచ్చాడు. రెండు ఖండాలై వున్న పామును చూచాడు. 'నాకు రాత్రి కలవచ్చింది; నన్ను పాముకరిచినట్లు. ఈపామును చంపిందీ ఎవరు?' అని ఆవర్తకుడు బిగ్గరగా అన్నాడు.

౪

ఆచెట్టు మొదట్లో ఆ

పెళ్లాంతో, పిల్లతో

న్నాడు, ఖాన్ కత్తిని

మరకలు వున్నాయి.

అంపుమీద ఆవర్తకు

ఖాన్‌వద్దకు పరుగెత్తుకొనిపోయి తన్ని కౌగలించుకుని 'నీవు నారక్షకుడవు, నాప్రాణదాతవు' అని పొగిడాడు.

తరువాత వారికథ తెలుసుకు

రెండో పావురపు పిట్టను కూడా కొంటెగా వదిలేసింది.

నూర్జహాన్

న్నాడు. వారికి కడుపునిండా అన్నం పెట్టించాడు. తనతో బాటు వారిని కూడా జాగ్రత్తగా లాహోరు తీసుకువచ్చాడు.

ఆవర్తకుని వెంటనున్న జ్యోతిష్కుడు ఆచిన్నారిబాలిక జాతకాన్ని పరీక్షించాడు. ఆమె గొప్ప రాణి ఔతుందనీ- అతిలోకసుందరాంగిగా కీర్తింపబడుతుందనీ జోశ్యం చెప్పాడు.

ఆబిడ్డను ప్రసవించిన పచ్చి బాలింతరాలు ఆమాటలువిని ఎంతమాత్రమూ నమ్మలేక అనాదర మందస్మితం చేసింది.

౫

కాని వారు లాహోరు చేరడంతోటే ఆబాలిక అదృష్టరేఖ కొద్ది
బయటపడడానికి ప్రారంభ

న్నిసా పితామహుడు
యాన్ చక్రవర్తికి
ండ్రికి: జహంగీరు తాతకు)
ట కాలంలో ఏదో గొప్ప ఉపకారం చేసివుండెను. ఆఉపకారం ఇప్పుడు అదునుకు వచ్చింది.

చేతిలో పైసాలేకుండా వచ్చిన కటికదరిద్రుడు అసఫ్‌ఖాన్‌కు అంతలో రాజాశ్రయం దొరికింది. అచిరకాలంలోనే అతడు మొగలాయి చక్రవర్తివద్ద కోశాధికారి ఐనాడు.

మిహిరున్నిసా క్రమంగా పెరిగి పెద్దఅవుతూవుండెను. మిహిరున్నిసా అంటే స్త్రీలలో సూర్యబింబం అని అర్థం. కాలక్రమాన్ని ఆమె సార్థకనామధేయ ఐంది. ఆమె ఇప్పుడు దివ్యసుందరాంగి.

౬

రాజమందిరంలో ఆమె ఎక్కడికివెళ్ళినా అక్కడవున్నవారు లేచి నిలబడి అప్రతిభులై ఆమె సౌందర్యాన్ని విలోకనమధుకరాలతో గ్రోలేవారు.

అక్బరు చక్రవర్తి భార్య- రసపుత్రరమణి- రాణి జోద్‌బాయ్‌కి మిహిరున్నిసా అంటే ప్రత్యేకాభిమానం కుదిరింది.

ఆమె నేర్పుగా మిహిరున్నిసా అల్లికపని, కుట్టుపని, చదవడం, వ్రాయడం నేర్చుకుంది; పలుభాషలతో పరిచయం చేసుకుంది.

ఒకనాడు మిహిరున్నిసా రాచనగరుకు అంటివున్న తోటలో ఆడుకుంటూవుండెను. అప్పుడు అక్కడికి రాజకుమారుడు సలీమ్ పరుగెత్తుకుని వచ్చాడు.

౭

అతడు ఆమెచేతులో రెండు పావురపు పిట్టల్ని పెట్టి 'మా అమ్మ పిలుస్తూవుంది, పోయివస్తాను, అంతవరకు వీనిని జాగ్రత్తగా పట్టుకో' అని చెప్పి వెళ్లాడు.

సలీమ్ తిరిగి వచ్చేసరికి మిహిరున్నిసావద్ద ఒక్క-పావురమే వుంది.

'రెండోది -ఎట్లా పారిపోయింది?' అని అతడు ఆమెనుఅడిగాడు.

'ఇట్లా తప్పించుకుపోయింది' అంటూ మిహిరున్నిసా రెండో పిట్టనుకూడా వదిలివేసింది.

విడుదలపొంది ఆపిట్ట సంతోషంగా రెక్కలల్లారుస్తూ వారితలల మీదుగా చక్రాలు కొడుతూ ఎగిరిపోయింది,

సలీమ్ ఆశ్చర్యచకితుడయ్యాడు. కాని ఇంతలో కోల్కొని తన ఎదట నిలిచివున్న ఆఅమాయికబాలిక వదనదర్పణంలోకి తేరిచూడు.

అతనిముఖం హాసాంచితమైంది. 'నీవు చాలా అందంగా వున్నావు. నీపేరు ఎవరు?' అని అతడు ఆమెను అడిగాడు.

౮

నాటినుంచీ సలీమ్‌కు ఆమెపట్ల ప్రేమ కుదిరింది. ఎన్ని అవరోధాలు వచ్చినా అతడు ఆప్రేమను తెంపుకోలేదు.

సలీమ్ దృష్టి మరలించడానికి ఆమెను వేరే వివాహంచేశారు. ఆమె భర్తపేరు షేర్‌అఫ్‌గన్,

వివాహానంతరం ఆమె భర్తతో కలిసి వంగదేశానికి వెళ్ళింది.

షేర్ ఆఫ్గన్‌ను సలీమ్ చంపించాడని చెబుతారు నిజమెంతో చెప్పలేము.

వొకటిమాత్రంనిజం. షేర్ ఆఫ్గన్ మరణానంతరం సలీమ్ ఆమెను వివాహంచేసుకోడానికి ప్రయత్నించాడు. మిహిరున్నిసా చాలా తటపటాయించింది, చాలాసాతులు వద్దన్నది.

౯

కాని తుదకు ఒప్పుకుంది. సలీమ్ అప్పుడు జహంగీర్ అనే పేరుతో మొగలాయిచక్రవర్తి. మిహిరున్నిసా 'లోకకాంతి' అని అర్థమువచ్చే నూర్జహాన్ అనేపేరు ధరించి అతని అర్థాంగి ఐంది.

అప్పటికి ఆమె ముప్ఫయినాలుగుసంవత్సరాల ప్రౌఢ. ఆప్రౌఢనిర్భరవయఃపరిపాకంలో ఆమె అతిలోకమోహనాకారఐ వుండెను.

నాటినుండి పదహారు సంవత్సరాల అనంతరం ఆమెచేతుల్లో జహంగీరు చక్రవర్తి జీవాలువాశే వరకు అతనిజీవితంలో ఆమె పలుకుబడి అద్వితీయమై వుండెను.

న్యాయవిచారణ చేయడానికి సుప్రసిద్ధమైన మయూరసింహాసనం మీద అతడు కూర్చున్నప్పుడు కూడా అతని బుజంమీద పర్దాగుండా ఆమె కరపల్లవము వుండనేవుండేది.

మొగలు సామ్రాజ్యపు నాణాలమీద ఆమె ముఖము ముద్రితమయ్యేది. ఆమెదుస్తులు, ఆమెగృహాలంకరణాలు ఇతర విలాస స్త్రీలకు ఒరవడి దిద్దేవి. వస్త్రాలంకారాలవిషయమై ఆమె ఏర్పరచిన డిజైన్‌లు నేటికికూడ బజారులలో క్రయానికి దొరుకుతాయి.

౧౦

జహంగీరు మరణానంతరము నూర్జహాను ప్రాయకంగా లాహోరునగరంలోనే నివశిస్తూవుండెను.

లాహోరులో ఆమెది ఏకాంత జీవితం. భర్తృహీనలకు ఉచితమైన తెలుపే కట్టి ఆమె కాలక్షేపం చేసేది.

ఆకాలంలో ఆమెకు ఒకటే చింత. తాను అనంతంగా ప్రేమించిన జహంగీరుచక్రవర్తిని స్మరిస్తూ అతని అంతస్థుకు తగిన గోరీని నిర్మించడం. ఆగోరీ నేటికినీ దిల్‌కుష్ వనంలో విరాజమానమౌతూవుంది.

జహంగీర్ మరణానంతరం ఆమె పద్దెనిమిది సంవత్సరాలు జీవించింది. ఆమె చనిపోగా జహంగీరుగోరీకి రాయి వేటుదూరంలో ఆమెను సమాధిచేశారు. ఆమెగోరీ నిరాడంబరంగా వుంటుంది.

మొగలాయి సామ్రాజ్యంలో ఏమగువకాని నూర్జహానుఅంతటి చెల్లుబడిని చెలాయించలేదు.

ఆమె అందము, ఆమె చెల్లుబడికూడా నిరుపమానమైనవే.

మణిమాల

తులసిమొక్క సకలరోగనివారిణి

హిందువులకు తులసిమొక్క మిగుల పవిత్రమైనది. విష్ణుపూజకు ముఖ్యావసరమైనది. తులసిమొక్క ఆరోగ్యసాధనలో అత్యంతావసరమైనది గనుక హిందూమతములో దానికి పవిత్రస్థానమివ్వబడినది. పూర్వకాలపు ఋషులు దాని యుపయోగములను చక్కగా గుర్తెరిగియుండిరి.

తులసిమొక్క సాధారణముగా మార్చినుండి జూనుమాసములోగా నాటబడును. సెప్టెంబర్ అక్టోబర్ మాసములలో పుష్పించును. శీతాకాలములో విత్తులు ముదురును. అనగా సంవత్సరమంతయూ, తులసి దొరకును. తులసిమొక్క రెండు మూడడుగుల ఎత్తునకు పెరుగును. అది మంచి వాసనగలిగి తినుటకు వగరుగా నుండును. అందలి భాగములన్నియూ, ఆకులు, విత్తులు, వేళ్లు, మొదలుగూడ కుపయోగించును.

...్వరహారి. విత్తులు దగ్గు, పడిశము ...ు. మొదలు జీర్ణకారి. ఆకు ...నెను తీసి దానిద్వారా ...ధమైన కర్పూరమును తయారు చేయుదురు. తులసి మలేరియా జ్వరమును బాపును. దోమలబాధ తగ్గించును. చిన్న పిల్లలనుండి ముసలివారి వరకూ ఉపయోగించవచ్చును. రోజూ కొన్ని తులసి యాకులను నమలుచున్నచో సకల విధములైన రోగములను నివారింపవచ్చును. అందుకనే మన పెద్దలు పాదతీర్థముతో పాటు తులసిప్రసాదము నిచ్చుట వాడుకలో నున్నది.

దాని వాసనకు దోమలు మున్నగు క్షుద్రజీవులేగాక పాములుగూడ తొలగిపోవునని ప్రతీతి. గాలిని శుభ్రపరచును. పాశ్చాత్యవైద్యులుగూడ మలేరియా జ్వరచికిత్సకై తులసిని వాడుదురు.

తులసి యాకులతో కొన్ని మిరియాలను మర్దనచేసిగానీ, కషాయము కాచిగానీ సేవించినచో అన్ని విధములగు జ్వరములు అంతరించును. చక్కని పథ్యముతో తులసిని వాడినచో క్షయరోగముగూడ నివారింపబడునని ప్రతీతి. తులసియాకు కషాయములో యింతచక్కెరగా ఆవుపాలు వేసి సేవించినచో ఆయాసము, జలుబు, దగ్గు మాయమగును. ఆకులను నిమ్మరసముతో మర్దనచేసి పూసినచో చర్మరోగములు హరించును. ముఖము మీది మచ్చలను మాపి కాంతినిచ్చును. అన్ని విధములైన పుండ్లు, రాచపుండు, గజ్జి, గాయములు, సెగపుండ్లుగూడ యీ లేపనముతో మాయును.

పాము కాటుకు వెంటనే తులసియాకులను భక్షించవలెను. తులసివేరు 2 తులములు ఒక తులము మిరియాలతో నూరి నీళ్ళలో కలిపి పాము కాటుతో బాధపడువారికి త్రాగించవలెను. మూర్ఛలోనుండిన వారికి తెలివినిచ్చును. పాము కుట్టినచోట తులసియాకును నూరి పట్టించినచో అది విషముమూలమున నల్లగామారును. వెంటనే దానిని మార్చి కొత్తనుండు పట్టించవలెను. విషము పూర్తిగా హరించు వరకూ అట్లు చేయవలెను.

గర్భకోశములకు సంబంధించిన వ్యాధులలో తులసి బాగుగా నుపయోగించును. బాలెంతజాడ్యములు ప్రసవస్రావములను కుదుర్చును. పురుషులు తులసి విత్తులు సేవించినచో వీర్యవృద్ధియగును. సంతానోత్పత్తి కలుగును. అందుకు 18 గుంజల తూకము తులసివిత్తుల చూర్ణమును, 36 గుంజలయెత్తు బెల్లపుపాకములో కలపి ఉదయము, సాయంత్రము ఆవుపాలతో సేవించినయెడల నపుంసకత్వము తొలగును.

—విజయవాణి.

... ...

ఉయ్యాలపాట

ఈపాటను డోర్నకల్లునుండి శ్రీయుత గండి అనంతరామగౌడుగారు పంపినారు.

“ఇట్టిపాటలను స్త్రీలు వరినాటు కాలమున ఎక్కువగా పాడుచుండుట వాడుక.” చదువురాని స్త్రీలు రామాయణమును పాటగాపాడుకొని అటు జీవనమును, ఇటు అధ్యాత్మికమును సాధించుకొనుచున్నారు. పండితులు చదువుకొన్నవారు. “శుద్ధబ్రహ్మపరాత్పరరామ” అను సంక్షిప్తరామాయణగీతికలను చదువుకొందురు. చదువురాని తెనుగు స్త్రీలు

ఈరీతిగా పాటలుపాడుకొని పురాణ గాథలను స్మరించుకొందురు. ఈపాట అష్టవిధరగడలలో నొకరగడయైయున్నది. ఈయుయ్యాలో అను మకుటము తీసివేసిన రగడయగును. ఈపాటను శ్రీగాడుగారు పూర్తిగా సేకరించి యుంచుకొనుట బాగుండును. మాకును నొకప్రతిపంపిన కృతజ్ఞులముగా నుందుము. భాష అపభ్రంశము గా మారినందున మూడునాలుగు సవరణలు చేసినాము. తెనుగు జాతీయపదములు ఈ ౭౮ పంక్తులలోనే యెన్నియో అందమైనట్టివి కనబడుచున్నవి. ఆడితప్పనిరాజు, అలవిగాదు, తరబడి, అంబాడుట, కొలువుదీరు, కోపదారి, సప్పసప్పన అనుపదాలు అందముగా ఇమిడియున్నవి. ఈపాటవలన పల్లెటూరిలో చదువురాని స్త్రీలలో రామాయణకథ ఎట్లు ప్రచారములోనున్నదో వెల్లడి యగుచున్నది.

—గో. ప. సంపాదకుడు.

వుయ్యాల వుయ్యాల వుయ్యాలో
వుయ్యాల వుయ్యాల వుయ్యాలో
అయోధ్యనగరాన వుయ్యాలో
ఆడితప్పనిరాజు వుయ్యాలో
దశరథమారాజు వుయ్యాలో
ధరణి యేలుచునుండె వుయ్యాలో
ఆరాజుసంపదా వుయ్యాలో
అలవిగాదుర సెప్ప వుయ్యాలో
సంపదుండిన నేమి వుయ్యాలో
సకలముండిన నేమి వుయ్యాలో
కొడుకులా లేరైరి వుయ్యాలో
కొడండ్లు లేరైరి వుయ్యాలో
వారాలతరబడి వుయ్యాలో
పక్కపొద్దులుండి వుయ్యాలో
యాగాలు చేసిరి వుయ్యాలో
ఆభార్యభర్తలు వుయ్యాలో
శివుడువారికినిచ్చె వుయ్యాలో
శిశువులనల్గుర వుయ్యాలో
పెద్దభార్యకుబుట్టె వుయ్యాలో
పేరైనరాముడే వుయ్యాలో
కైకకుపుట్టెనే వుయ్యాలో
కమ్మనిభరతుండు వుయ్యాలో
చిన్నభార్యకుబుట్టె వుయ్యాలో
సిసువులుయిద్దరు వుయ్యాలో
పెద్దన్నలచుమన్న వుయ్యాలో
పిన్నడుశత్రుఘ్నుడు వుయ్యాలో
అంతకంతకువీరు వుయ్యాలో
అంబాడజొచ్చిరే వుయ్యాలో
పిల్లచేష్టలుసూచి వుయ్యాలో
ప్రేమతో ఆరాజు వుయ్యాలో
అన్నిపనులువిడిచి వుయ్యాలో
ఆటపాటలతోటి వుయ్యాలో
కాలముగడుపంగ వుయ్యాలో
కాచొచ్చెపదియేండ్లు వుయ్యాలో
ఒక్కనాడారాజు వుయ్యాలో
పెక్కుమంత్రులతోటి వుయ్యాలో
కొలువుదీరిచియుండ వుయ్యాలో
కోపదారియోగి వుయ్యాలో
గడియపొద్దెక్కంగ వుయ్యాలో
గడువుదాటుచువచ్చె వుయ్యాలో
సప్పసప్పనరాజు వుయ్యాలో
సకలమంత్రులురాగ వుయ్యాలో
ఎదురేగినిలువున వుయ్యాలో
యెరగిదండముబెట్టి వుయ్యాలో
వెంటబెట్టుకపోయి వుయ్యాలో
వెండిపీఠముమీద వుయ్యాలో
కూర్చుండబెట్టిరి వుయ్యాలో
కోపాలకౌశికుని వుయ్యాలో
వుయ్యాల వుయ్యాల వుయ్యాలో
వుయ్యాల వుయ్యాల వుయ్యాలో

—గోలకొండ

లెక్క పెట్టు నేవుంటుంది గాని లోకం అవసరం గ్రహించదు.

ధన్యజీవి

కనుకనే అగుబడేదానికన్నా
వినబడేదే ఎక్కువ లోకానికి—

రచయిత:
'భమిడిపాటి'

'పొటాసియం సైనేడ్!'—భళేలు మని కొట్టుకుంది లైబ్రరీ కిటికీతలుపు.

'అవును! ఏం! పిడుగుపడ్డట్టయిందా? ఆ పేరుచెప్తే మీరు ప్రళయాన్ని చూస్తారు మీదృష్టిలో. గుడ్డివాళ్లు! మీకేం తెలుసు! మానవజీవితంలోని మాధుర్యాన్ని ంచవిచూపే అమృతమని! ప్రళయ ప్రభంజను వేగాన్ని ఆపివేసి శాంతిస్థాపన చేసే వజ్రాయుధమని! ఏమహానీయుడు కనిపెట్టాడోగానీ, చిరస్మరణీయుడు! దైవసమానుడు!'

పట్టువీడిన కిటికీతలుపు 'కటకట' శబ్దం చెవుల్లో అల్లరిచేస్తూంది.

నిశ్శబ్దత ఆవరించింది. చీకటితోనే గోమైంది చినుకు.

* *

! మహాప్రళయం! ఆకాశ
ంద మహాసముద్రంలో.
ళమంతటికి నల్లపూత!

'జిగేల్' మనే తెల్లగీతలు కడుపు చీల్చుకుంటూ, 'గడగడ' మనే పిడుగులు చప్పుడు, 'హోర్!' అనే చావుమోత! ఎన్నెన్నో జీవులల్లాడిపోతున్నాయి. ఆ నిశరాత్రి !

నిశ్శబ్దాన్ని చీలుస్తూ అడుగులు చప్పుడు, 'ఊం!' అనే గుర్రుశబ్దం తప్ప మరేగొడవ లేదు. ఆకాశం బ్రద్దలైపోతూంది. ఆకాశాన్ని అందుకునే ప్రయత్నంలో వుందా పెద్దకెరటం. అంతరిక్షాన్ని తాకింది. పెద్దచప్పుడుతో కూలిపోయింది. ఒడ్డుచేరిపోయింది.

'గడగడగడడం!' అనే అశనిపాతం.

లోకాన్నంతా 'జిగేల్' మనిపించేసి త్రుటికాలంచీకటినిపారద్రోలేవిద్యుల్లత.

మళ్లా నిశ్శబ్దం. చీకటి- పెద్ద తుఫాను అనంతరం ప్రకృతిలా.

ఆకాశం కళ్లుమూసేసుకుంది. అంతవరకూ ఏడ్చి, ఏడ్చి, కళ్ళనే కార్చేస్తూంది. హృదయానికి శాంతినిచ్చింది. శాంతంగా మూసేసిన ఆకళ్లు మరి తెరవలేదు.

ప్రకృతిలో అది కలిగించిన ఆరాటం జలప్రవాహాలు ప్రమాదాలు. యుద్ధభూమి, శ్మశానభూమి సంబంధం ఏర్పరుచుకున్నాయి. ఏకైక మారణభూమి-కాదు వారధి- గా మారిపోయిందిలోకం.

ఇంకెంతసేపటి కాఆరాటం ఆగుతుందో! మరిఆణిగేదేంటి? ఎంత స్థైర్యాల్యాన్ని అది ప్రసాదించ గలిగినా గాయం తగిలినచోటు మచ్చపోతుందా? మచ్చలోంచిగాయం కనబడదూ?

* * *

అబ్బ! అన్నంతపనీ చేశాడు. ఎంత ధైర్యవంతుడు! సామాన్యబాలుడందే లోకం! మానవాతీతమైన మహత్కార్యం చేశాడు. ప్రకృతిలో ప్రతీ జీవమూ చలించిపోయింది. అదీ త్యాగమంటే! అంటుంది అంతరాత్మ, కాని

'ఏంత్యాగం! ద్రోహం!'

'కాదు సర్వమానవకళ్యాణానికి-లోకం దృష్టిలో ద్రోహాలే కారణాలు తెలుసా? అడిగిచూడు! అగుబడ్డ ప్రతి ఆనందజీవి 'ద్రోహి' అవునో కాదో? ద్రోహం ఎలాటిదో?

లోకం గ్రహించగలదా ఏమిటి శాంతిని? అదేవస్తున్నప్పుడు తప్పంటారు. ఏం లోకం? ఆహృదయం ఎంత మండుతూంటుందో గదా! ప్రేమపూరితహృదయాలు జీవితానందసంధాయకములు అయిన హృదయపాలకులను, అజన్మాంతం సేవనీయులను మొదలంట నాశనంచేయ తలపెట్టేవారున్నారా?

విశ్వమానవకళ్యాణ మపేక్షించి, యిలాటితుఫానులలోబలయ్యేవారుఎందరో!

లెక్క పెట్టగలదా? లోకం. లెక్క పెట్టు నేవుంటుంది గాని అవసరం గ్రహించదు. తుఫాను అంత బాధ కల్గిస్తుందనే అసహ్యపడతారుగానీ, తదనంతరం వచ్చిన ప్రశాంతవాతావరణానికికారణం అదేనని తెలుసుకుంటారా !

అంతానికి కారణాన్ని అభినందించిందా? లోకం అంతా 'అదృష్టం' అనే అంటుంది అంధలోకం.

కనుకనే అగుబడేదానికన్నా వినబడేదే ఎక్కువ లోకానికి !

ఆ అభాగ్యజీవులు దేశక్షేమానికిచేసే మహాత్యాగాలే ఈనాటికింకా లోకానికి కలిమి, బలిమి, చేకూర్చుతున్నాయి నడయాడ కలుగుతూంది లోకం.

లేకుంటే ఎప్పుడో కృంగిపోయేదే ఈ గుడ్డిలోకం !

కనకాంబ—ఆమెతోకూడావుండే కుటుంబశాస్త్రి—భోగీశ్వరాలయం—

వికల్పానందస్వామి

స్వామిగారి గంభీరోపన్యాసము శ్రోతలపై,
ముఖ్యముగా బాలవితంతువులపై బాగా పనిచేసింది...
వెంకటమ్మ, సుందరమ్మ, లక్ష్మీకాంతమ్మ వితంతు
త్రయం... ఈ వితంతుత్రయంతో పరమార్థగోష్ఠి
స్వాములవారు అర్థరాత్రివరకు జరిపేవారు...

రచయిత :

బులుసు నరసింహం బి.యే., బి.యెల్.

యోగులందరికిని. ఏదో ఒక్క విధమైన ఆనందముదొరకుటచే కాబోలు తమనామధేయముల చివర యీఆనందశబ్దము చేర్చుకుంటూ వుంటారు. వివేకానందుని మొదలు యోగానంద, బ్రహ్మానంద, సచ్చిదానంద, సహజానంద, శ్రద్ధానంద, శుద్ధానంద, బోధానం దాదియోగులెందరో పవిత్రమైన మన భారత దేశమునకు వన్నె తెచ్చేరు.

అట్టి యోగులను గురించి కాదు నేను వ్రాయబోయేది. వికల్పానందస్వామి అనుపేరుతో ఎచ్చటనైననూ యెవరైననూ యోగి యున్నచో వారికి నావ్రాతలు వర్తించవు.

నా 'వికల్పానందస్వామి' నాకల్పనా ప్రపంచములో నాకలం సృష్టించిన యోగిగాన వ్యక్తిగతంగా తీసుకోరని నానమ్మకము. తీసుకోకూడదని నాప్రార్థన.

ఉత్తరదేశంలో ఆలయంచిన్నదైనా ఆవరణపెద్దది వుంటుంది. దక్షిణేశ్వరంలో రామకృష్ణపరమహంస పూజించే కాళికాదేవి ఆలయం చూడండి దానిచుట్టూవున్న ఆవరణలో సుళువుగా పదివేలమంది కూర్చోవచ్చును.

మన దేశములోకూడా ప్రాకారములు పెద్దవి చేసుకోనవలసిన అవుసరం కనబడుతూవుంది.

నలుగురినీ పదిసంవత్సరముల పాటు పరిపరివిధముల యాచించి మా కనకాంబగారున్నూ, ఆమె సహాయార్థము ఆమెతోకూడా ఉండే కుంటుంబశాస్త్రిన్ని ప్రతిష్ఠ చేయించిన భోగేశ్వరాలయంలో ఆవరణవిషయమై తగుశ్రద్ధ తీసుకోబడినది.

దేవాలయం ప్రతిష్ఠచేయక పూర్వమే యిచ్చట నిత్యమూపరమార్థగోష్ఠి జరుగుతూ ఉండుననే ఉద్దేశ్యముతో అధమము వెయ్యిమందైనా కూర్చోడానికి వీలుగా స్థలం ఏర్పాటుచేయబడినది.

ఇంతేకాదు. పరమార్థగోష్ఠి వినుటకు వచ్చే వితంతువులకు, ఉపన్యాసాలు యిచ్చే స్వాములవార్లకు హరికథా కాలక్షేపములుచేసే భాగవతార్లకు, హిందీరామాయణాలు చెప్పే నవీనపండితశ్రేష్ఠులకు బస చేయుటకు ఆలయం ఆవరణలోనే ప్రత్యేకం ఏర్పాట్లు చేయబడినవి.

కనకాంబగారున్నూ, ఆమెతో కూడా కుటుంబశాస్త్రిగారున్నూ, భోగేశ్వరునికే అర్పణ అయిపోయినందున ఎల్లప్పుడున్నూ వారిసాన్నిధ్యమందే వారిసామీప్యమ
ఆలయం ఆవరణలోనే
గదులలోవుంటూఆలయ
ఆలయములో జరుగ
మునకును అవసరమైన
చేస్తూవుండేవారని వేరే చెప్పనవసరంలేదు.

చిన్ననాటినుండియు నిరంతర బ్రహ్మచర్యవ్రతము నల్పుచు వేదశాస్త్రములను ఆమూలాగ్రముగ పఠించి ఒకప్పుడు కాశీపండితులని

పేరొంది కొద్దిరోజులక్రిందటనే గురువాజ్ఞ ననుసరించి లోకమునకు తద్గుణోపాయమును జూపుటకు ఆశ్రమమునుండి బాహ్యప్రపంచమునకు వెలువడిన వికల్పానంద స్వామివారియుపన్యాసములున్నూ, గీతాకాలక్షేపములున్నూ భోగీశ్వరాలయములో ఒక నెలరోజులు జరుగుననియు, ఇటువంటి మహత్తరుణమును గోల్పోవలదనియు ప్రజలనందరినీ, హెచ్చరించుచూ కరపత్రములు పంచిపెట్ట బడినవి.

కరపత్ర ప్రచారము చాలదని కనకాంబగారు- దండోరా వేయుటలో సినిమాప్రొప్రయిటర్లవల్ల మెడల్సు పొందిన మాదిగ రామస్వామి (ఇదివరలో రాముడు) చేత గ్రామమంతా స్వామిగారి రాకనుగురించి డప్పుతో చాటింపించింది.

మంచిరోజు చూచి ఒక శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు భోగీశ్వరాలయంలో వికల్పానంద స్వామిగారి గీతోపన్యాసముల ప్రారంభదినోత్సవము జరుపబడినది.

నిర్ణీతసమయమునకు ఆలయం ఆవరణంతా నిండిపోయినది. జనం కిక్కిరిసి కూర్చున్నారు. ఇసుక వేస్తేరాలదు. స్త్రీలకు ప్రత్యేక స్థలములు ఏర్పాటు చేయబడినవి. కాని స్త్రీ పురుషు లొకరి కొకరు కనబడకుండా మధ్య తెరఏమిన్నీ లేదు.

స్వామిగారు కూర్చొనుటకు ఒక చిన్న ప్లాట్ఫారం ఏర్పాటుచేయబడి అందుపై ఒక కుర్చీయున్నూ, కుర్చీముందుఒకబల్లయున్నూ ఏర్పాటు చేయబడినవి. బల్లకు యిరు ప్రక్కలను ప్లాట్ఫారంమీదనే 4 కుర్చీలు వేయబడినవి. ఇవి ప్రసిద్ధ ప్రేక్షకులకు ప్రత్యేకంఏర్పాటు.

వికల్పానందస్వామి నిశ్చిత సమయమునకు కనకాంబ, కుటుంబశాస్త్రిల సమేతము ప్లాట్ఫారంపైకి విచ్చేసినారు.

‘ వికల్పానందస్వామికి జై, ’ ‘హిందూమతానికీ జై,’ ‘భగవద్గీతకుజై ’ అను కేకలతోను. కర

తాళధ్వనులతోను ఆవరణ మ్రోగి పోయినది. పిమ్మట స్వామిగారు కుటుంబశాస్త్రి వేసిన చామంతిదండ సవరించుకుంటూ కుర్చీలో కూర్చున్నారు.

స్త్రీలు వున్న వైపునుండి కనకాంబగారు స్వామిగారి ప్రజ్ఞలను గురించిన్నీ, వారి కార్యక్రమమును గురించిన్నీ సంక్షేపముగా ప్రశంసించిన పిమ్మట స్వామిగారి ఉపన్యాసము ప్రారంభమైనది.

మనిషి స్ఫురద్రూపి అని చెప్పుటకు వీలులేకపోయిననూ ఆశ్రమ నియమములలో స్త్రీపురుగు వాసన కూడా తగులగూడదను నియమముంచుటచేతనో, నిరంతర యోగ సాధన మహాత్మ్యమువలననో స్వామిగారి శరీరము గట్టిపడి విగ్రహ పుష్టికి లోపము కలుగలేదు.

కుర్చీలోనుండి లేచి ప్రేక్షకులందరివైపును చిరునవ్వుతో వకసారి దృష్టి ప్రసరించి ప్రథమదినమున స్వామిగారు తమపూర్వ వృత్తాంతమును గురించి మృదుమధురభాషలో ప్రసంగించి భగవద్గీత సారాంశము కొద్దిమాటలలో చెప్పి ఆత్మజీవనములోనుండు పరమానందమును–‘ అన్నప్రాశననాడు ’ చంటిపిల్లలకు పరమాన్నం రుచి చూపించినట్లు–రుచిజూపి ప్రథమోపన్యాసమును ముగించిరి.

ప్రథమోపన్యాసము ఇంద్రజాలమువలె పనిచేసినది. స్వామిగారికి తెనుగు బాగా రాకపోయిననూ, అచ్చటచ్చట శూద్రత్వము వెల్లడియైననూ పరమార్థ రహస్యము బాగా తెలిసినవాడనియు, ఉపన్యాసములు వినదగినవనియు ప్రేక్షకులలో– ముఖ్యముగా అర్ధభాగమును మించిన ఆడవాళ్ళలో–అభిప్రాయము కలిగినది.

మరుచటిదినం సభ ప్రారంభమయ్యేసరికి మొదటిదినం వచ్చినవారికంటె రెట్టింపుజనం వచ్చేరు. స్త్రీలకు ఏర్పాటుచేయబడిన ప్రత్యేకస్థలం చాలనందున ప్రహరీ గోడకూడా పగులగొట్టించి అవతలనున్న ఖాళీస్థలంలోకూడా తాత్కాలికంగా ఒక తాటియాకుల పందిరి కనకాంబగారే ఏర్పాటు చేయించినది. ఈపందిటిలో చంటిపిల్లలతల్లులను కూర్చోబెట్టేరు.

రెండవదినం ఉపన్యాసం ఇంకనూ ఆకర్షణీయముగ నుండెను. గీతాసారమును ప్రేక్షకులకు బోధించుటలో స్వామిగారు మన సామాన్య దైనికజీవనములోనుండి ఉపమానములను, ఉదాహరణలను ఇచ్చుచు శ్రోతల హృదయములను మనస్సులను రంజింపజేయుచుండెను.

“......కులస్త్రియః” అను శ్లోకమును అధారపర్చుకొని, స్వామిగారిట్లుపన్యసించిరి. “మన స్త్రీ జాతియొక్క హీనస్థితిని జూచి నేను కన్నీరు కార్చుచుందును. స్త్రీజాతికి చూపలసిన గౌరవమును చూపక పురుషుల విలాసార్థము పరిక్రియలక్రింద ఉపయోగించుకొనుటవలననూ, వారి జన్మహక్కులు వారికి ప్రసాదించక పోవుటవలననూ భారతదేశ మధోగతిపాలైనది.

బీ. సీ. లనాటి శాస్త్రములనూ స్మృతులనూ ఆధారపర్చుకొని, వితంతువివాహములను నిషేధించుటవల్లనున్నూ, బాల్యవివాహములను నిషేధించక పోవుటవల్లనున్నూ బ్రాహ్మణజాతి క్షీణించి, యీనాడు నాయెడమ ప్రక్కను కూర్చొనియున్న బాల వితంతు సోదరీమణుల నిందరిని చూడవలసిన అభాగ్యము నాకు కల్గినది.

మన హిందూసమాజము వీరి యానందమునకేమి తోడ్పడుచున్నది? ఈ ప్రపంచము వారి కొసంగలేని యానందమును పరమార్థము వారి కొసంగగలదు. తుచ్ఛ ఐహికభోగములను విడనాడి శాశ్వత సుఖమును జేకూర్చు పరమార్థమే వీరికి శరణ్యము. అట్టి పరమార్థము సులభసాధ్యముకాదు. పరమార్థశిక్ష నభ్యసించి శ్వరుని సాక్షాత్కార కొని జీవుల కుద్ధార జూపుచు, శ్లేష్మము కొనుచున్న ఈగలవలె ప్రధానమైన ఈప్రపంచములో కొట్టుకొనుచున్న అభాగ్యజీవులకు తరుణోపాయమును జూపుటకు లోకకళ్యాణార్థము మానవ శరీరమును ధరించిన మహాపురుషుల సహాయ మవసరము. నేనట్టి మహాపురు

షుడను కాకపోయిననూ అట్టిమహా పురుషుల శుశ్రూష జేసి వారి మార్గమును గ్రహించినవారిలో నొకడనని చెప్ప సాహసించుచున్నాను. నాకు తెలిసిన సాధన మార్గములను నాసోదరసోదరీమణుల కుపదేశించుటకు నాకెట్టి అభ్యంతరమును లేదు. అట్టిసేవయే నాకర్తవ్యము. నాపరమావధి.'' అనియును ఇంకేమేమో చెప్పి స్వామిగారు కరతాళధ్వనులు చెలరేగు చుండ కుర్చీలో కూర్చున్నారు.

స్వామిగారికి పరమార్థవిషయమైకొన్ని పడికట్టుముక్కలు పడినవి. చెప్పేవాడు పరిపాటుగా చెప్పకుపోయిననూ నోటిమాటకు గొప్ప ప్రభావముకలదు. చెప్పేవిధముగా చెబితే మేజిక్‌లా పనిచేస్తుంది.

హిట్లరు, మనపట్టాభి, రాజగోపాలాచారి, సత్యమూర్తి ఇత్యాదుల పలుకుబడి కిదే కారణము. స్వామిగారి గంభీరోపన్యాసము శ్రోతలపై, ముఖ్యముగా బాలవితంతువులపై బాగా పనిచేసినది.

వెంకటమ్మకు చిన్నతనంలోనే వైధవ్యము సంభవించినది. సుందరమ్మ రెండుమూడేండ్లు కాపురం చేసినపిమ్మట వితంతువైనది. లక్ష్మీకాంతమ్మకు నడికాలంలో భర్తృవియోగము కలిగినది.

స్వామిగారి ఉపన్యాసములు వినుటకు వచ్చే వితంతుబృందములో అధికసంఖ్యాకులు బ్రాహ్మణులు, వైశ్యులే.

పునర్వివాహములు లేకపోవుట వలననో- ధనము, తీరిక ఉండుట వలననో- పూర్వ సంస్కారములను బట్టి పుట్రెతో పుట్టిన పరమార్థ చింత ప్రోద్బలమువల్లనో ఈరెండు వర్ణాలవారే తరుచు పరమార్థ గోష్ఠి అంటే విరగబడతారు.

స్త్రీలమాట అటుండనిమ్ము. కాలక్షేపముకాక రిజాలాగా తిరుగుతూ మన బెంచికోర్టులలోనూ, మేజిస్ట్రేటుకోర్టులలోనూ, మునసబు కోర్టులలోనూ, శెషన్సు కోర్టులలోనూ, ఎంతమంది పురుషులు పోగవుతున్నారు కారు?

నడివీధులలో ఏమట్టిమందులా డో తనమందులు అమ్ముడవుటకు నాలుగు అల్లాయి కబుర్లు బిగ్గరగా చెబుతూ ఒక అర్ధణా సీసాతో అన్నిరోగాలు నివారికైపోతాయంటే ఎంతమంది యెగరేసుకు పోతున్నారు?

దొమ్మరి విద్యలకు, వీధి జ్యోతిషములకు ఎంత ప్రోద్బలమున్నది?

ప్రపంచములోనున్న దేశాలన్నిటిలోనూ ఏదేశములో సోమరితనము మెండు? అని పోటీపరీక్ష పెడితే మనదేశమునకు మొదటి ప్రైజు వస్తుందని నానమ్మకము.

చెప్పకొనుటకు భారతదేశపు జనసంఖ్య నలభై కోట్లు. కన్ను, కాలు, ముక్కు, మొగము, బుద్ధి, మెదడు సరిగావున్నవారు ఒకకోటి అయిననూ ఉంటారని తోచదు. తగినశిక్షనిచ్చి తగిన వృత్తులు కల్పన జేసి నిర్బంధముగానైననూ పాటుపడునట్లు చేయిస్తే ప్రజ లీ దుస్థితిలో నెందుకుంటారు? దేశమున కీ దుర్గతి ఎందుకు పడుతుంది?

అసలు కథకు వద్దాము. విధవరాండ్రలో తిండీ గుడ్డకు లోపము లేనివారు లొడ్డులోసుగు అమ్ముకున్న బాపతో, పుత్రసంతానంలేక భర్త యావదాస్థికి కర్తలైన బాపతో, ఒక్కసారే మనోవృత్తి క్రింద వేలుమూటకట్టుకున్న బాపతో కొందరు వితంతువులను కనకాంబగారు భోగీశ్వరాలయ ప్రతిష్ఠాసందర్భములో జర్గించిన పర్యటనములలో గాలంవేసి పట్టినది.

వెంకటమ్మ, సుందరమ్మ, లక్ష్మీకాంతమ్మ, కొన్ని సంవత్సరముల నుండి ఆలయం ఆవరణలోనే ప్రత్యేకగదులలో కాపురంవుంటున్నారు. దినదినము ఇట్టివారి సంఖ్య అభివృద్ధిచెందుతూ వున్నది. వీరి స్నానములకు జపములకు భోజనములకు ఆలయం ఆవరణలోనే ప్రత్యేకం ఏర్పాట్లు చేయబడినవి. అయ్యేఖర్చంతా కనకాంబా, కుటుంబశాస్త్రీ వీరి తలలనే రుద్దుతూ ఉండేవారు.

వికల్పానందస్వామిగారికిని వీరితోవచ్చిన శిష్యునికిని ఆవరణలోనే మేడమీాద ఒకగది నివాసమునకు ఏర్పాటు చేయబడినది.

ఉపన్యాసము ముగించిన పిమ్మట విశ్రాంతికొరకు స్వాములవారు ఈ గదిలో ప్రవేశిస్తూవుండేవారు. పరమార్థసందేహాలున్నవారు కూడా స్వాములవారిని వెంబడించి స్వాములవారు ఫలహారానంతరం కొంచెం సేదదీర్చుకొనినపిమ్మట తమ సందేహములను విన్నవిస్తూ ఉండేవారు.

ఇట్లు వెంబడించువారిలో ఆలయం అవరణలోనే నివాసములు ఏర్పాటుచేసుకున్న వితంతుత్రయం నిత్యము హాజరీలోవారు.

పరమార్థగోష్ఠి రాత్రి 10 గంటలవరకు ఒకప్పుడు అర్థరాత్రివరకు, కూడా జరుగుతూ వుండేది.

తిర్గి ఉదయం 8 గంటల లగాయతు 10 గంటలవరకు కూడా పరమార్థ సందేహనివారణలలోనే గడుస్తూ ఉండేది.

ఉపన్యాసములు 20 రోజులు సాగేసరికి స్త్రీ విజ్ఞానిసుల ప్రోద్బలముపైని రాత్రిసమయము ప్రత్యేకము వీరికే ఏర్పాటుచేయబడినది.

వితంతుత్రయముకు స్వామియెడల అనన్యభక్తి కుదిరి, దినదినము అభివృద్ధి చెందుచున్నది.

10 రోజులలో స్వాములవారి ఉపన్యాసములు ముగించునను వార్త వినినకొలది శ్రోతలసంఖ్య పెరుగుటకు ప్రారంభించినది.

కొందరు ముసల్మానుభక్తులు కూడా స్వామివారి ఉపన్యాసములు వినుటకు వస్తూవుండేవారు. భక్తికి వర్ణభేదము జాతిభేదము, లింగభేదము లేదు. ఈరహస్యము కనకాంబగారు చిన్నతనంలోనే గ్రహించినది. అందువలన యీసాకు చెబుతూ ఎవరువచ్చిననూ ఆలయం ఆవరణలో అభ్యంతరం లేదంటూ ఉండేది.

శ్రోతలసంఖ్య పెరిగిన కొలది స్వామిగారికివచ్చే పండ్లు ఫలములు, రూపాయిలు, అర్ధలూకూడా పెరుగుతూవుండేవి. స్వామిగారుకూడా ఉపన్యాసముమీద ఒకదృష్టి, వచ్చే ఆదాయముమీద ఒకదృష్టి, ఉంచుతూ ఆయన, ఆయనశిష్యుడు వచ్చినదంతా పోగుచేసుకు పోతూ వుండేవారు.

స్వామిగారు 4 రోజులకు ఉపన్యాసములు సమాప్తిచేస్తారనగా 'రేపు ఉపదేశములు, రేపు ఉపదేశములు' అను వార్తలు చెలరేగినవి.

పురుషులకు, స్త్రీలకు, స్త్రీలలో ప్రత్యేకముగా సిగ్గు హెచ్చువుండే బాలవితంతువులకు, ఉపదేశములకు కాలనిర్ణయములు ఏర్పాటుచేయబడినవి.

వందలాది స్త్రీ, పురుషులకు ఉపదేశ దీక్ష నొసంగి స్వాములవారు వారికి తరుణోపాయము, తనకు జీవనోపాయము, కలుగజేసి, కలుగ జేసుకున్నాడు.

అంత్యోపన్యాస సమయము వచ్చినది. ఉపన్యాసానంతరము స్వాములవారి ప్రశంసోపన్యాసములు, ఇతర సత్కారములు జరిగిన పిమ్మట స్వస్తి చెప్పి ఎవరిండ్లకు వారు వెళ్ళిపోయినారు.

వితంతుత్రయం మాత్రం యథావిధిగా స్వాములవారిని వెంబడించినారు. ఆరాత్రి పరమార్థగోష్ఠి అర్ధరాత్రివరకు సాగినది. అందరూ వదలిననూ వితంతుత్రయంమాత్రం స్వాములవారి సాన్నిధ్యముననే ఉండిపోయినారు. ఉదయం స్వాములవారి అంత్యసందర్శనంచేయుటకు చాలామంది వచ్చినారు.

కాని వితంతుత్రయమును వెంటబెట్టుకొని స్వాములవారు తెల్లవారుఝాముననే పరారీ అయినట్లు తెలిసినది.

నాటినుండి నేటివరకు వీరెక్కడవున్నదీ తెలియదు.

ఏకొండలలోనో ప్రత్యేకం స్త్రీలకొఱకే ఒక ఆశ్రమము ఏర్పాటు చేసినట్లు తెలియుచున్నది. కాని ఆస్వాములవారు మళ్ళీ మావూళ్ళో కాలుపెడితే చావతన్నుతామని వారి భక్తజనులంతా అంటూవుంటారు. ఎప్పుడైననూ వికల్పానందస్వామి. నిర్వికల్పానంద స్వామి యని వేషభాషలు మార్చుకొని మావూరు వస్తే వారికెట్టి గౌరవము జరుగునో చూడవలసివున్నది.

'చీర లేకపోతే నాకు పండుగు వెళ్లదనుకున్నారా?'

'పుల్లంపేట జరీచీర'

[చిన్న కథ]

'మామిడిపిందె లంచుకున్నారేమో... బాబోయ్! పద్దెనిమిది మూళ్ళపొడుగున్నట్టుంది... మాఅమ్మ యిలాంటిది ఒక్కటీ పెట్టలేక పోయింది...ఎన్నాళ్ళనుంచో మనసుపడుతున్నా నీ రంగుకోసం. పాపం, చెప్పినట్టు తెచ్చిపెట్టారు.'

రచయిత:

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

౧

యాజులు నెల్లూరిజిల్లాకోర్టులో గుమాస్తాగా వుండినప్పటి సంగతి.

ఇక నెలా పదిహేను రోజు లుండనగా, సంకురాత్రి పండుక్కి రాధమ్మని పుట్టింటివారు తీసుకువెళ్ళరని తేలిపోయింది.

అప్పటి కామె పద్దెనిమి దేళ్ళపిల్ల. పండుగు లన్నీ, పబ్బాలన్నీ, అచ్చట్లన్నీ ముచ్చట్లన్నీ కిందామీదా పడిపోతూ వుండేవయస్సు.

దగ్గిరగా వున్నంత కాలమూ పుట్టింటివా రామెకి లాంఛనాలన్నీ బాగానే తీర్చేవారు, కాని నెల్లూరికీ, పిఠాపురానికీ రానూ పోనూ కూతురికీ అల్లుడికీ కావలసిన రైలు ఖర్చుల మొత్తం తెలిశాటప్పటికి వారికి గుండె లాగిపోయాయి.

ఇది ఆలోచించి చివరికి రాధమ్మ కూడా సరిపెట్టుకుంది.

మొదట మాత్రం తండ్రి రాసిన వుత్తరం చూసుకుని ఆమె నిర్ఘాంత పడిపోయింది.

ఇది యాజులు గుర్తించాడు. అతని హృదయం దడదడ కొట్టుకుంది; కాని వొక్క క్షణంలో తేరుకుని, ఆమె కళ్లల్లోకి జాలిగా చూసి, తన వెచ్చని పెదవులతో తాకి ఆమె పెదవులకు చలనం కలిగించుకున్నాడు.

తరవాత "మడి కట్టుకోండి" అంటూ ఆమె వంటింటోకి వెళ్ళిపోయింది.

అతను తాపితా కట్టుకున్నాడు. కుచ్చెళ్లు పోసుకునేటప్పుడు "రెండేళ్ళకిందట విజయదశమినాడు నీ అత్తవారిచ్చారు నీ కిది. ఇంత గొప్పవి కాకపోయినా, ప్రతీసంవత్సరమూ నువ్వు నీ అత్తవారి బహుమతులు కట్టుకుంటూనే వున్నావు; కాని, పుట్టింటి వా రిస్తూనే వున్నారు గదా, లోటు లేదుగదా అనుకుంటున్నావే కాని రాధకి నువ్వొక్క చీర అయినా కొనిపెట్టావా, పాపం! చిలకవంటి పెళ్లానికి మొగుడు చూపించవలసిన మురిపం యిదేనా? చివరికి వొక్క రైక అయినా కుట్టించావా? నీ కిది బాగుం దనిపించిందా!" అని యెవరో నిలవతీసి అడిగిన ట్టనిపించింది.

దీంతో వల్లమాలిన సిగ్గువచ్చి వూదర గొట్టేసింది.

దానిమీద 'ఇప్పుడేనా రాధకొక మంచిచీర కొనియివ్వా' లనుకున్నాడు. 'ఇచ్చి తీరాలి. పండుక్కి కొత్తచీర లేని లోటు కలగనివ్వ కూడదు' అనిదృఢపరుచుకున్నాడు.

కానీ, డబ్బేదీ?

ఏనెల జీతం ఆనెలకే చాలీ చా

లన ట్టుంది. అక్కడికీ నెల్లూరిలో యింటి అద్దెలు చౌక కనక సరిపోయింది; కాని లేకపోతే యెన్ని చేబదుళ్లు చేస్తూ యెన్ని వొడిదుడుకులు పడవలసివచ్చేదో!

రాధమ్మ కూడా పొదుపయిన మనిషి కనక ఆటసాగుతోంది; కాని కాకపోతే, ఆ చేబదుళ్ళకు సాయం యెన్ని అరువులు పెరిగిపోయి వుండునో!

ఏమయినా చీర కొనితీరా లని శపథం పట్టుకున్నాడు.

ఖర్చులు తగ్గించుకోడం తప్ప మార్గాంతరం కనపడ లేదు. ఆ ఖర్చులలో నేనా సంసారంకోసం రాధమ్మచేసేవాటిలో తగ్గించడానికివీలు కనపడదు.

దీనిమీద 'నాఖర్చులు తగ్గించుకుంటా' నని అతను నిశ్చయించుకున్నాడు.

అది మొదలు అతను నాటకాలకి వెళ్ళడం కట్టిపెట్టేశాడు. పుస్తకాలు కొనడం మానేసి భాండాగారానికి వెళ్ళసాగాడు. ఒకటి రెండు వినోదయాత్రలు చాలించుకున్నాడు. కోర్టుకి వెళ్ళేటప్పుడూ వచ్చేటప్పుడూ బండెక్కడం తగ్గించుకున్నాడు. మధ్యాహ్నం కోర్టుదగ్గిర ఫలహారం వొక్కటే కాదు, కాఫీ కూడా మానుకున్నాడు.

పొద్దుటి పూట మాత్రం యింటి దగ్గిర కాఫీసేవ మానుకో లేదు. అంచేత రాధమ్మ కిదేమీ తెలవకుండా జరిగిపోయింది.

౨

ఆ వేళ పెద్దపండుగు.

మధ్యాహ్నం రెండుగంటల సమయంలో, యాజులు, రాధమ్మ యేం చేస్తోందో చూడా మని వసారాలోకి వెళ్ళి జంటవెదురుకుర్చీలో కూచున్నాడు. ఉన్నచీరల్లో మంచివి నాలుగు పట్టుకు వచ్చి 'వీటిలో యేది కట్టుకోను చెప్పండీ' అంటూ రాధమ్మ పక్కని కూచుంది.

'నన్నడగడం యెందుకూ?'

'మంచిచీర కట్టుకోడం మీకోసమా, నాకోసమా?'

'నాకోసమే. అయితే, ఆచీరలన్నీ మీవాళ్ళిచ్చినవి. వాటిమీద నా కేమీ అధికారం లేదు'

'అదేమిటండీ?'

'ఏకసక్కెం చెయ్యడం లేదు నేను'

'చె—ప్పండీ పెడర్థాలు తియ్యాకా'

ఇలా గునుస్తూ ఆమె కుడిచెయ్యి అతని నడుముకి చుట్టేసింది.

దానిమీది, ఆనందమూ, వుద్వేగమూ అతికష్టంమీద అణుచుకుంటూ అతను 'నేను మానెయ్యమన్నది మానేసి కట్టుకో మన్నది కట్టుకుంటావా?' అని గంభీరంగా ప్రశ్నించాడు.

'ఆ'

'అయితే అవన్నీ పెట్టిలో పెట్టేసి రా'

ఆమె కేమీ అర్థం కా లేదు. అయినా, యేదో లేకుండా అతనలా చెప్ప డని యెరుగును కనక, అతనికి అడ్డుమాట చెప్ప లేదు కూడా కనుక, వొక్కమాటు గంభీరంగా చూసి అవి యింటో పెట్టేసి వచ్చి, మళ్ళీ పక్కని కూచుని 'మరి చెప్పండీ' అని అడిగింది.

వెంటనే అత నొక్కమాటు మందహాసం మొలిపించి, అతి తాపీగా లేచి, అతిదర్జాగా వాకిట్లోకి వెళ్ళి, మేజాసొరుగులో నుంచి వొక పొట్లం తీసుకు వచ్చి అతిప్రేమతో ఆమె కందించి దగ్గిరగా కూచున్నాడు.

ఆమె చేతులు గబగబ లాడిపోయాయి.

విప్పి చూడగా, అల్లనేరేడుపండు చాయలో నిగనిగ మెరిసి పోతూ వుల్లంపేట జరీచీర.

'ఇదెలా వచ్చిం దండీ?' అని అడుగుతూ ఆమె మడత విప్పింది; వెంటనే మైజారు కొంగున వున్న జరీ నిగనిగ, ఆమె కళ్ళల్లోనూ, చెక్కిళ్ళమీదా, పెదవులమీదా తళుక్కు మంది.

దాంతో అతని మొగం మరీ గంభీరముద్ర వహించింది.

'చెప్పండీ'

'వెళ్ళి కట్టుకు రా'

'మానేస్తానా యేమిటి చె—ప్పండీ'

'చెప్పనా యేమిటి కట్టుకురా'

ఆమె గదిలోకి వెళ్ళి మడత

పూర్తిగా విప్పగా యేదో కింద పడింది.

'ఇందులో పట్టు జాకెట్టుకూడా వుందండీ'

'ఇంకేం, తొడుక్కు రా'

యాజు లిక్కడ మాట్లాడకుండానే కూచున్నాడు కాని 'మామిడిపిందె లించక్కున్నాయో!' 'బాబోయ్! పద్ధెనిమిది మూళ్ళ పొడుగున్నట్టుంది' 'మా అమ్మ యిలాంటిది వొక్కటీ పెట్టలేకపోయింది' 'ఎన్నాళ్ళనుంచో మనసుపడుతున్నా నీరంగుకోసం. పాపం, చెప్పినట్టు తెచ్చిపెట్టారు' అంటూ అక్కడ రాధమ్మ రిమార్కులమీద రిమార్కులు దొర్లించేసింది.

అది విని తన కష్టం పూర్తిగా ఫలించినందు కతను చాలా సంతోషించాడు.

తరవాత ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ వచ్చి వొళ్ళో కూచుని ఆమె 'యిదెలా వచ్చింది చెప్పరూ?' అని మళ్ళీ అడిగింది.

'పుల్లంపేటలో వొక దేవాంగి నేశాడు'

'ఊహూ'

'అది తెప్పించి నాతా సుదర్శన శెట్టి నెల్లూరి పెద్దబజారులో పెట్టి అమ్మాడు'

'సరే'

'నేను కొన్నాను'

'బాగుంది'

'నువ్వు కట్టుకున్నావు'

'ఎలా వచ్చిందీ?'

'మళ్ళీ మొదలా?'

'మరి నా ప్రశ్న అలాగే వుండిపోయింది కదూ?'

'లేదు, బాగా ఆలోచించుకో'

'పోనీ, యిది చెప్పండి. డబ్బెక్కడిదీ?'

'మన యింటోదే'

'నాకు తెలవకుండా యెలా వచ్చిందీ?'

'మిగిలిస్తే వచ్చింది'

'ఎవరూ?'

'నేను'

'ఎలా మిగిల్చారూ?'

అతను రెప్పవెయ్యకుండా చూశాడు.

'చెప్పరు కాదూ? అయితే నన్ను—'

'ఆగు ఆగు. ఇవాళ పెద్ధ పండుగు. అలాంటిమాటలు రాకూడదు'

'అయితే, మరి చెప్పండి'

యాజులు జరిగిందంతా చెప్పాడు; కాని, నమ్మలేక, ఆమె, 'నిజంగా?' అంటూ చెయ్యి చాపింది.

'అక్షరాలా నిజం. ముమ్మాటికీ నిజం' అంటూ అత నాచేతిలో చెయ్యి వేసి, ఆచెయ్యి గిల్లాడు.

ఆమె మనస్సు గుబగుబ లాడిపోయింది. హృదయం నీరయిపోయింది. కళ్ళు చెమ్మగిల్లాయి.

'చూశారా? నా చీరకోసం కారెండలో నడిచివెళ్ళారా? అక్కడ కడుపు మాడ్చుకుని వుసూరుమంటూ పని చేశారా? చీర లేకపోతే నాకు పండుగు వెళ్ళదనుకున్నారా? నేను రాకాసినా?' అని యిక మాట్లాడలేక చేతులు అతని కంఠానికి పెనవేపి తన శిరస్సు అతని భుజం మీద ఆనుకుని దుఃఖించసాగింది.

అది చూసి మొదట అతను నిర్విణ్ణు డయిపోయాడు; కాని తరవాత 'ఛా! ఏడుస్తావా? నేను ఏది వద్దనుకున్నానో అదే చేస్తావా? ఇలా చూడూ. అబ్బే! అయితే నాకూ నీకూ మాట ల్లేవు. నాకూ నీకూ జతలేదు' అని బెదిరిస్తూ మూతి బిఘాయించుకుని ఆమె మొగం పైకెత్తి కొంటె చూపులు చూశాడు.

ఏడ్పల్లా ఆమెకి నవ్వాయిపోయింది.

'మరి నాతో యెందుకు చెప్పారు కారూ? నేనుమాత్రం కాఫీ మానుకోకపోదునా? దాంతో మీకూడా జామారు రాకపోవునా?'

'ఇప్పుడు రాకపోతేనా?'

'ఏదీ, చూపించరూ?'

ఇద్దరూ లేచారు. ఒకర్ని వొకరు పొదివి పట్టుకుని వాకిట్లో మేజా దగ్గిరికి వెళ్లారు. యాజులు సొరుగు లాగి వెంకటగిరి సరిగంచు చాపు పైకి తీశాడు.

అది చూసి, ఆమె సంతోష విహ్వాల అయి 'మరి తొరగా కట్టేసుకోండి' అంటూ అతని భుజాలు వూపేసింది.

ఆ శోక గీతాల్లోని మాధుర్యాన్ని అనుభవించే లోకానికి వా

'ఎడారి ఒంటె'

ఇసక...! ఇసక...! ఎటు చూసినా ఇసకే! ఎంతదూరం పోయినా ఇసకే!

ఇసకలోంచి ఈదుకుంటూ ఒయ్యారంగా పోతోంది ఓ ఒంటె.

అస్తమిస్తోన్న సూర్యునిలోని ఎఱ్ఱటి జీరలూ,—ఒంటె మెళ్ళోని గంటలూ, అతని కళ్ళల్లో ప్రతిధ్వ స్తూ, ఆకల్ని మరపిస్తున్నై.

ఆకాశ సౌధంలో ఓ రేఖా, చుక్కా నాట్యం చేస్తోన్నై.

ఒంటెదిగి టెంట్ వేసుకున్నాడతను.

ఇసకలో పరుపు వేసుకుని ఆకాశవీధుల్లో తిరగ నారంభించాడు.

అబ్బా! ఎన్నిలతుల జ్యోతులు! వాటిమధ్య మెరుస్తూ చంద్రరేఖ!

ఇసక తునకల్లో తనూ—! హాయ్!

గుండెల్లో కొట్లాడు కుంటున్న భావాల్ని గొంతెత్తి పాడాడు. ఎంత మాధుర్యం?

విశ్రాంతి తీసుకుంటోన్న ఒంటి వింటోంది.

చీకట్లను చంపుతూ ఉషః కాంతులు.

పక్కనేవున్న ఒయాసిస్‌లో పాడుకుంటూ స్నానం.

ఎండ వేడిలో,— తెచ్చుకున్న పుస్తకాల్ని చదువుకోవడం; భావ గీతాల్ని వ్రాసుకోవడం.

ఎడారి వెన్నెల్లో విలాసంగా ఒంటిమీాద కూర్చుని విహారం.

పెదిమల్ని కదలిస్తే పరిమళాలు పూస్తై... తేనియల్ని ఒలికిస్తూ.

తెచ్చుకున్న వెన్నాళ్ళుంటై!— తినేస్తూంటే!

రోజురోజుకీ ఎక్కువ గీతాల్ని పాడ్తోన్నాడు.

ఆకలీ ఎక్కువ అవుతోంది.

ఇంటికి పోతే...!

తన కిల్లెక్కడ?

అడిగే దెవరు తనని? అందరూ అసహ్యపడేదేగాని!

తన శోకగీతాల నీడల్లో విశ్రాంతి తీసుకుంటుందేగాని—తనకి తేనియల్ని పోసి పోషించదుకద!—

కొందరు కొమ్మల్నే కొట్టుకు పోతారు,- స్వార్థపరులు!

ప్రేయసీ ప్రవాసంలో బాధపడి పోతున్న అతను 'ప్రేయసీ రేల నన్ను...నన్ను విడువుడు...వెక్కి వెక్కి ఏడ్చివైతు!' అని ఏడ్చేందికి కూడా స్వేచ్ఛలేని లోకాన్ని వదలి ఎడారుల్లోకి పోయ్యాడు.

కన్నీళ్ళలో శాంతిని తాగే వాడతను.

ప్రేయసీ ప్రేమలో కమ్మని కల

నిమ్మకాయ యెండు డిప్పలు

నిమ్మకాయ తొక్కలు బాగాఎండ బెట్టి నిలవవుంచుకోవడంవల్ల ఒక మంచి ఉపయోగంవుంది.

వర్షాకాలంలో తేమకి ఇంట్లోగబ్బు వాసన కొట్టినప్పుడు, ఇతరసమయాల్లో ఎప్పుడేనా దుర్వాసన వేసినప్పుడు ఆ ఎండునిమ్మకాయ డిప్పలు నిప్పులమీాద వేస్తే, అందుమీాద వచ్చేపొగ దుర్వాసన్ని కొట్టివేస్తుంది.

టిని పాడిన కలం ఆకలితో యెంత కాలిపోయిందో అక్కరలేదు.

ల్నికంటూ, వలపు తేలియల్లో ఊర్తూ, ఊగుతూ, ఎన్నిపాటల్ని పాడాడు !

అవన్నీ ఇసక తునకల్లోనూ, చుక్కల్లోనూ, ప్రతిజ్వలించాయి! పొంగిపోయింది ఆ కవిహృదయం!

ఆకల్తోనూ, అలసటతోనూ కృంగిపోయింది కవి శరీరం.

ఎండ కాల్చేసింది.

ఎవరది ఆ అద్దంలో!—

అత నేనా !— పీక్కు పోయిన కళ్ళూ, మాసిన గడ్డాం, బిరుసుకు పోయిన జుత్తూ...అబ్బా!—

'బ్లేడ్స్' అయిపోయాయి !

అంత అందమైన గీతాల్ని పాడింది ఈపాడురూ పేనా !

ఏదీ, ఇప్పుడు పాడగలదూ?

ఊఁహూ !

సెలఏరులాగ చిందులు తొక్కుతూ నాట్యంచేసే ఆగీతాలు కుంటు పడ్తున్నాయి యెందుకు?

వెన్నెల వేడికి వాడిపోయి, ఆకలి చలికి కాలిపోతున్న అతన్ని పట్టి పీడించింది ఓ సమస్య !

ఈ పుస్తకం ఎవరి చేతుల్లో-!

బయల్దేరాడు ఒంటిమీద.

దారిలో ఇసక తుఫాన్—

ధూళిధూసరితములైన దుస్తుల్లో మెరిసి పోతోంది ఆ గీతకావ్యం.

అరబ్బులిద్దరు ఆత్రతతో జేబులన్నీ తడిమారు !

ఏమున్నై !

కలం, డైరీ తప్పితే !

కలంలో సిరాలేదు! పాళీ పగిలి పోయివుంది !

పుస్తకంతీసుకుని, కళేబరాన్ని నెట్టేశారు !

పున్నమి వెన్నెల్లో నక్కలు పీక్కుతిన్నై ఆనందంతో అరుస్తూ!

'ప్రేయసీ !' అని ప్రతిధ్వనించింది ప్రతి అణువూ.

కాలణాకి కలాన్ని,—

పావలాకి పుస్తకాన్ని,—డైరీని,— కొనుక్కున్నాడు ఓ అబ్బాయి !

కన్నీటి కలం

'డైరీ'లో 'ఎడారి ఒంటె— ఎముకలగూడెం.'

గీతాల్ని పాడాడు.

ఎంత హాయిగ వున్నై!-ఎంత ధన్యుడు ఆ కవి !

మరుక్షణంలో ఎన్నోలక్షల పుస్తకాలు లోకంలో ప్రవహించాయి !

ఆకాశంలో మార్మోగాయి ఆగీతాలు !

కవి ఆత్మ శాంతించింది.

ఆ శోకగీతాల్లోని మాధుర్యాన్ని అనుభవిస్తుందేకాని, —వాట్ని పాడిన 'కలం' ఆకలితో ఎంత కాలిపోయిందో, దానికేం కావాలి !

లోకంలో ఆయన వున్నప్పుడు ప్రతివారూ హింసించేవారు ! అసహ్యించుకునేవారు !

అతనివని తెలీక—అతని రచనల్ని గౌరవిస్తున్నా రిప్పుడు.

లోకానికి చాల నాల్కలు వున్నై !

కాని ఏం లాభం !

హృదయం మాత్రం లేదు !

రచయిత :

చిర్రావూరి సర్వేశ్వర శర్మ

రచయిత :

కె. వి. ఉమా మహేశ్వర శర్మ



మనవడు :

కథ చెప్పవూ అమ్మమ్మా ?

అమ్మమ్మ :

అలాగేరా నాయనా ! ఏంకథ చెప్పమన్నావ్ ?

మనవడు :

నీ కేకథలొచ్చో నాకేం తెలుసు! ఏదో కథ. వేగంచెప్పు...

అమ్మమ్మ :

(కథ మొదలెట్టింది)

అనగా, అనగా ఓ గొప్ప అరణ్యంలో ముగ్గురు అనాథ బాలికలున్నారు.

మనవడు :

అనాథలంటే ఏంటే ?

అమ్మమ్మ :

అదుగో ! మొదలెట్టేసరికేదో ప్రశ్న వేస్తావు. అనాథలంటే దిక్కులేని వాళ్ళన్నమాట ! పాపం ! వాళ్ళకీ తల్లీ తండ్రీ చనిపోయేరు. వాళ్ళ మావ వాళ్ళని పెంచుతుండేవాడు. అతగాడు రోజూ పొలం దున్ని వాళ్ళని పోషిస్తూవుండేవాడు. కాని వాళ్ళని నానాబాధలు పెట్టి చాకిరీ అంతా చేయించేవాడు.

అలా గడిచిపోతూండేవి వాళ్ళ రోజులు— పాపం !

ఓ రోజున——ఆకాశాన్ని పేదరాసి పెద్దమ్మ కుంకం ఎండపోసిందటా వే మవ్వా— అలాంటప్పుడు వాళ్ళ వాకిట్లో ఓ తెల్లని పక్షి వచ్చి వాలింది, ఆపిల్లలు ముగ్గురూ పక్షి దగ్గరకుపోయి దాన్ని ఇంటికిరమ్మని సంజ్ఞ చేశారు. అలాగే అంది పక్షి.

మనవడు :

అమ్మమ్మా ! పక్షన్నావుగాని అది ఏంపక్షో చెప్పేవు కావు.

అమ్మమ్మ:

ఏదో పక్షి, తెల్లని పక్షి. నాకంత బాగా జ్ఞాపకం లేదు— ముసలిముండని ! ఇహ— విను— దాన్ని తీసుకెళ్ళి ఓ పాతపంజరంలో పెట్టి ధాన్యంగింజలూ పళ్ళూ పెడ్తూ ఉండేవారు పాపం! వాళ్ళకి ఆపక్షితోనే కాలక్షేపం అయేది. ఆ పక్షి పెరిగి పెద్దదయింది—

ఇల్లా ఉండగా ఓరోజున తన్ను బోనులోనుంచి విడిచిపెట్టమని ఆ పక్షి కోరిందా ముగ్గురు పిల్లల్ని.

మనవడు :

అయితే పక్షులు మాట్లాడతాయీ? అమ్మమ్మా !

అమ్మమ్మ:

చెబుతాగా ! కథకి కాళ్లు, చేతులు ఉంటాయిట్రా బాబూ!

పాపం ఆపిల్లలకి ఎంతో విచారం వేసింది దాన్ని వదిలి పెట్టడానికి కొసకి వాళ్ళ ప్రాణాలు బిగపట్టి ఆపక్షిని వదలేసేరు.

ప్రతీ రోజూ రెండుకుండలు గుమ్మందగ్గ రుంచుతే దాన్నిండా ఆహారం తెచ్చిపెడతానని చెప్పి పక్షి ఎగిరిపోయింది.

మనవడు :

అయితే! వాళ్ళ మావకి సంగతేం తెలీదూ ?

అమ్మమ్మ :

వినరా— వినుగత్తించక! తినబోతూ రుచి అడగడం ఎందుకు ?

అలా ఆపక్షి రెండు కుండలతో

కంచికిపోయిన కథలు ౧:

కూరలు పచ్చళ్లు, మాంసం తెచ్చి ఇస్తూ ఉండేది...

చిన్న మనవరాలు :

మరి ఇడ్డెనులో !

మనవఁడు :

అయితే, నేను చెంబే ఎత్త లేనుకదా అది రెండుకుండలు ఎలా మోస్తోందే!

అమ్మమ్మ:

దానికుపాయం లేదనుకున్నావా ఏమిటి? ఆపిల్లలు కావడిలో కుండలు పెట్టి ఉంచుతే, అది ముక్కుతో తీసుకెళ్ళి ఆహారం తెచ్చి ఇచ్చేది. అదికాకుండా, అదేదో దేవత అనికూడా చెప్పుకుంటూ ఉండేవారు.

[అప్పుడే, గం 9-30 లు అయింది. పెద్దమనవఁడు సినీమాకెళ్లి వచ్చేడు.]

అమ్మమ్మ :

అన్నయ్యకి అన్నం పెట్టేసివచ్చి చెబుతాలే, చిట్టీ!

మనవఁడు :

చెప్పక పోయేవు సుమా!

[పెద్దవాడి భోజనం అయింది. వచ్చి కూర్చున్నాడు. అమ్మమ్మ కథ ప్రారంభించింది]

అమ్మమ్మ :

అల్లా ఉండేసరిక్కల్లా వాళ్ళ మావఁకి సంగతి తెలిసింది. ఓర్వ లేక పోయేడు.

ఓనాడు ఆపక్షి వచ్చే వేళకి కాచి దాన్ని చంపేసేడు.

మనవఁడు :

ఆఁ...! చచ్చిపోయిందీ? పాపం! దుర్మార్గపువెధవ! చంపేసేడు.

నేనుంటే మన దండాసాడిచేత తన్నించి ఉండేవాణ్ణి.

అమ్మమ్మ :

దాని మాంసం తినేసి దాని ఎముకలు దూరంగా పారేసేడు..

[పదిగంటలు కొట్టింది గడియారం. పాన్పుమీది కొరిగేడు పెద్దబ్బాయి. నిద్దరపట్టదు. ముసలిదానిమాటలు చెవిని పడుతున్నై. విసుగుకున్నాడు.

పెద్దమనవఁడు :

అమ్మమ్మా! నీకథలో 'జంపో' లేదు.

అమ్మమ్మ :

అదేమిట్రా నీ కిందాక అన్నంలో వేసిన జంకాయి పచ్చడి బావ్ఁలేదూ?

మనవఁడు :

(నవ్వుకొని ఊరుకున్నాడు)

అమమ్మ :

(కథ కంటిన్యూచేసింది మళ్లా)

ఆ పారేసిన దుమ్ముల్ని ఆ పిల్లలు తెచ్చుకొని పెరట్లో పాతేరు. అక్కడ కొన్నాళ్ళకి పెద్దచెట్టు లేచింది. దాని నిండా వింత వింత పువ్వులు, కాయలు, పళ్లు కాచేయి. పువ్వుల్లో ముత్యాలుండేవి. అదీ ఆశ్చర్యమైన సంగతి!

మనవరాలు :

మన కోచెట్టుంటే బాగుండును సుమా!

ఈ సంగతంతాచూసి వాళ్ళ మావఁ ఓర్వలేక వాళ్ళని చెట్టు దగ్గరికే పోనిచ్చేవాడు కాడు.

ఈ సంగతి ఆవూరి రాజుకి తెలిసి ఆ ముగ్గురి పిల్లల్ని కాపాడ్డానికి నాలాంటి ముసలమ్మని సప్లై చేసేడు.

మనవఁడు :


అయితే అమ్మమ్మా! రాజు తెలివి తక్కువవాడు గాని, అలాంటి చెట్టుదగ్గర ఓభవనం కట్టించుకొని ఆముగ్గుర్ని పెళ్ళాడి అందులో ఉండలేక పోయేడూ?

అమ్మమ్మ :

బాగా చెప్పేవురా బాబూ! నీవ్వే ఆరాజుకి మంత్రిగా ఉంటే ఇలాంటి సలహా ఇచ్చి వుందువు, మరి పడుకోండి——

కథ కంచికి.

మీరు మంచం మీదకి.



౧౪౭

రాష్ట్రగానము

శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి గారిచే గానంచేయబడ్డ కృతి. వెల ౦-౨-౦ ప్రతులకు- కవిగారి పేరట- బోర్డుహైస్కూలు, బాపట్ల అని వ్రాయాలి.

పొరుగింటి పుల్లకూర రుచి అనుకొని చూచిన విషయాలకన్నిటికీ స్వాగత మిచ్చే ఆంధ్రకుమారీ కుమారుల నొకసారి వీపుతట్టి విస్మరించిన తెనుగు నుడికారపుం బసను, కరడుగట్టిన ఆంధ్ర తేజం కరగి పరవళ్లుతొక్కే కృష్ణవేణీ పాయల్లోంచి నిజగుణధ్వనులలో, శయ్యలతీపి మత్తు విదలించి కదలించి, మత్తేభశార్దూల విక్రీడితమ్ముల మాంద్యమ్ము వదలి, యిది నా తాతతండ్రులు మెట్టిన గెడ్డ అనుకొన్న ఆహ్లాదంలోని చల్లందనాల ఉత్పలచంపకమాలల సీసమ్ము సహితము రంగరింపబడ్డ సరసకవితా స్రవంతి శ్రీ సీతారామమూర్తి చౌదరిగారి హృదయావేదన ద్రవించిన రాష్ట్రం పూజనీయం. అంచేతే గానం చేయబడ్డది. 'దెల్లువాఁడుల్లంఘింపఁగరాదు తల్లిపలు కట్లో రత్నసేయందగుణ్,' అని ఆన పెడ్తూన్నాడు కవి.

తూర్పు పశ్చిమాంధ్ర వివాదము మిథ్య అన్నది నిరూపించి తంపరికోరులను సిగ్గుపడునట్లు చేస్తాడు ఈ గ్రంథంలో కవి. ప్రతిపద్యం రసోదయం.

పీఠికలో అపర శ్రీనాథకవితల్లజులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు యీ కవి ఆంధ్రమాతకు, భాషకుచేసిన సేవ విపులపరుస్తూ ఆఖరున సముద్రమునకు ఏతామెత్తినట్లు సత్కవిత్వమునకు విమర్శ అని ముగించారు. ఇంతకన్న యీకబ్బమునుగూర్చి ఏమిచెప్పాలి గనక! ఆంధ్ర ప్రశస్తిని వేవిధాల వర్ణించి యింకా ఎన్నో కృతులు లోకానికి అందజేయుడని కవిగారిని కోరుతున్నాను.

—అత్తిలివారు.

౧౪౮

పాలస్తీనా

నవయుగ ప్రచురణాలయం (పెడసనగల్లు పోష్టు, కృష్ణాజిల్లా) వారు లోకానికిచూపిన కరదీపిక. వెల ౦-౨-౦.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి రచన అంటేచాలు. ఈకృతికిగల వ్యాప్తి, పేరూ విశదమౌతాయి.

నార్లవారు అంతర్జాతీయ విషయాల్ని ఉన్నది ఉన్నట్టుగా చెప్పటంలో ఆంధ్రంలో ఎంతచక్కగా పలకగలరంటే ఓనమాలు నేర్చే పిల్లలకుగూడ రాజకీయాలు కథలల్లా ఒంటబట్టేట్టూ, అంతేకాకుండా మరపురాని సన్నివేశాలు పలికే ఘట్టాలల్లో ఊగిసలాడించే ఉడుకెత్తు భాషామాధుర్యాలు చవిచూపించే ప్రజ్ఞ ఉంది.

ఇందుచేర్చిన రెండుమూడు చిత్రాలు చదువరుల మనస్సుల, నా ప్రదేశాలల్లో లగ్నంచేస్తవి. ఎల్లరూ చదువతగ్గ గ్రంథం

—అత్తిలివారు.

౧౪౯

యౌవనజ్వాల

దొరకేచోటు- సంజీవైమ్స్, మద్రాసు- మూల్యం పండ్రెండణాలు మాత్రం గ్రంథకర్త: శ్రీ కుందుర్తి నరశింహారావు గారు.

ఈకృతిలో గీతాలూ, వృత్తాలూ, గేయాలూ కలసి ఉన్నాయి. 'ఎవడు పిండిన నెత్తురు పతంగు హృదయపిండము నుండి వర్షించు నిటులు?' అంటాడు కవి యౌవనపు 'పట్టపగలు' జ్వాల లారంభించువేళ. మధ్యగా తోటమాలి కూలివారల పల్కరిస్తూ 'మా తెలుగుదేశమందలి మాలపల్లి.........అంధకారమంటెట్టు లడగియుండె అనే చింతతో కడాపటికి కన్పడని యొకానొక బలానికి లోగి 'నాతరము గాదు నీ ఖేలనమ్ము కేల, యెన్నినాళ్లు వేధించునో యెరుగ' నని అయినా దానికే యత్నింతు, నన్ను పట్టుకూడా సడలి—'జగము ఈమహా యత్నమందే నశించు నేమి?' అన్న నిరాశలో ముగిస్తాడు. పట్టినపట్టు సాంతం చూసిన కబ్బాలు యింకా యింకా వ్రాయాలి యీకవిగారని మా ఆశ—

—అత్తిలివారు.

౨౫౯

కీలెరిగినవాత

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్న కథల సంపుటాల్లో ఇదిమూడోది. సాంసారికములగు కథానికలు వ్రాయడం శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిది తిరిగినచెయ్యి. మనోజ్ఞాలైన వారికథలు ఇంతవరకు పత్రికలలోనే చదవడానికి అవకాశముండేది. ఇప్పుడు వారు వానిని ప్రత్యేక సంపుటాలుగా ప్రచురించి తెలుగువారి అందుబడికి తెస్తున్నారు.

ఈమూడోసంపుటములోని కథపేరు 'కీలెరిగినవాత.' ఇందులో కృష్ణవేణి ప్రధానపాత్ర. రాధ, యాజులు ఆమెతల్లిదండ్రులు. ఆతలిదండ్రుల పడుచుకాలపు సంసారంలోని ఒకప్రణయఘట్టం 'పుల్లంపేటజరీచీర' అనేపేరుతో ఈసంచికలో స్థలాంతరంలో ముద్రితమైంది. ఆమూడు పేజీలఘట్టమూ చదివినవారికి ఆగ్రంథంలోని శైలి తెలుస్తుంది.

కాని పాఠకులు ఒకమెలుకువ వహించాలి. తల్లిదండ్రుల ఈప్రణయ ఘట్టాన్నిబట్టి కృష్ణవేణి దాంపత్యజీవనం కూడా అశ్లేరసమయమయిందని భావించకూడదు.

కృష్ణవేణి ఆంగ్లవిద్య నేర్చిన మగువ. ఆలస్యంగా పెళ్లిచేసుకున్న మానిని. కాని మొగుడు దద్దమ్మ. పైగా కృష్ణవేణికి ఇల్లుపట్టిన వెధవాడబడుచు ఒకతె దాపరించింది. దానితో ఆమెకాపరం మూన్నాళ్ళముచ్చటఐంది. ఫలితంగా ఆమెమగనితో జపాన్‌కుస్త్రీకికూడా సిద్ధపడ్డది. 'నాకు మొగుడే కావాలంటే లక్షమార్గాలున్నాయి తెలుసా? పురుగా!' అని క్రుద్ధకేసరిలా భర్తని విసిరికొట్టింది.

కృష్ణవేణిది అది ఒకతీరుపాత్ర. సంస్కారాభిలాష ఆమెలో సంస్కారాభాస ఐందేమో అనేఅనుమానం కలక్కమానదు. శ్రీసుబ్రహ్మణ్యశాస్త్రిగారి ఇటీవలికథల్లో భర్తలకంటె భార్యలు ప్రబలలుగా కనిపిస్తున్నారు. ఆకనిపించడం ఈకీలెరిగినవాతలో పారంభమైంది.

క్రౌన్ సైజు. గ్లేజు కాగితాలు 130 పుటలు. వెల ఆరుఅణాలు. ప్రతులకు గ్రంథకర్తపేర రాజమండ్రి వ్రాయాలి.

౨౬౦

వాసవి

౧౬-వ ఆర్యవైశ్యమహాసభాసంచిక. వైశ్యకులోద్ధరణకు పదిహేను సంవత్సరాలు సాగుతూవున్న వాసవిపత్రికను ఒకసంవత్సరంగా మామిత్రులు, వైశ్యకులభూషణులుఐన పండిత శ్రీ నమ్మాళ్వారుగారు ప్రచురిస్తూవున్నారు.

ఇటీవల మదరాసులోజరిగిన ఆర్యవైశ్య మహాసభ సందర్భంలోవారు వాగువిప్రత్యేకసంచికను వెలువరించారు.

సైజు పూర్వపుదే ఐనా పుటలలో, పటాలలో విస్తృతినంది సంచిక ఎంతో ఆకర్షణీయంగావుంది. సంచికకు విషయగౌరవంకూడా కూర్చడానికి సంపాదకులు శ్రమించివుండగాన్ని యీసంచికలోని ప్రతిఒకవ్యాసమూ తెలుపుతూవున్నాయి.

ప్రతులకు 251 నెంబరు పోస్టుబాక్సు, మదరాసు చిరునామాకు వ్రాయాలి.

౨౬౧

విశాలాంధ్రము

సుప్రసిద్ధాంధ్ర నాయకులైన శ్రీ అవటపల్లి నారాయణరావుగారు రచియించిన ఒక అపూర్వగ్రంథం.

యీగ్రంథంలో మనం ఎనభైమందికిపైగా ఆంధ్రమహాపురుషులతో పరిచితిని పొందుతూన్నాము. రాష్ట్రంలోని ఆంధ్రనాయకులే కాక రంగూన్, నిజాం, అలహాబాద్ మున్నగు రాష్ట్రేతరాంధ్ర భాగాలలోని ఆంధ్రనాయకుల గుణజీవితాలు ఇందు ప్రస్తావితాలయింది.

అయితే ఇందులో ఆయావ్యక్తుల జననకాలము, జన్మస్థలము మొదలయిన సామాన్యపు భోగట్టాలులేవు. ఎంతసేపూ ఆవ్యక్తి యొక్క ఉత్కృష్ట. విశిష్టగుణపరిశీలనము, ప్రదర్శనము. తెలుగులో యీతీరు కొత్తది. ఇందుకు నారాయణరావుగారిని అభినందింపకతీరదు. వాడుకభాషలో రచనసాగించి శ్రీనారాయణరావుగారు యీగ్రంథప్రయోజమాన్ని మరింతపెంచారు.

ఫెదర్ వెయిట్ కాగితాలమీద గ్రంథం సుందరంగా ముద్రితమైంది. ప్రతులకు గ్రంథకర్తపేర 26 8 లూయీస్ట్రీటు రంగూనుకువ్రాసేది.

* మేమాసపు యుద్ధజ్వాలలు *

మేమాసంలో హిట్లర్ మరింత విజృంభించాడు. ఏప్రిల్ 9-వ తేదీని అతడు ప్రారంభించిన నార్వే దండయాత్ర మేమాసపు ఆరంభంలో అతనికి అనుకూలంగా పర్యవసితమైంది.

నార్వే దక్షిణభాగంలోని అండాల్సునెస్ నుండి మిత్రమండలివారు తమసేనల్ని ఉపసంహరించుకున్నారు. ఈ ఉపసంహారంలో మిత్రమండలివారికి ఎట్టినష్టంకాని కలగలేదు.

మిత్రమండలివారు విడనాడి లేచిపోగా అండాల్సునెస్ నౌకాశ్రయాన్ని జర్మన్‌లు సునాయాసంగా ఆక్రమించుకున్నారు.

అండాల్సునెస్‌కు ఉత్తరాన్ని ఉన్న తమసేనల్ని మిత్రమండలివారు దరిమిలాను నామ్‌సస్‌నుంచి ఉపసంహరించుకున్నారు.

నార్వే ఉత్తరభాగంలో నార్విక్ చెంత మాత్రం యుద్ధం యధారీతిని సాగుతూవుండింది.

నార్వేలో ఈగొడవ ఇట్లా వుంటూవుండగా మే 10-వ తేదీ శుక్రవారం ఉదయాన్ని హిట్లర్ లగ్జెంబర్గు, హాలెండు, బెల్జియం దేశాలమీద దాడి ప్రారంభించాడు.

ఇందులో హాలెండుకు మాత్రం దాడికి పూర్వం హిట్లర్ ఒక మెమోరాండాన్ని అందించాడు. ఆ మెమోరాండంలో హాలెండు మిత్రమండలివారి పక్షాని పక్షపాతంచూపుతూ వుందనే నేరం మోపబడింది.

బెల్జియంకు ఈమాదిరి మెమోరాండం ఐనా అందచేయబడలేదు. రెక్కలల్లార్చుకుంటూ వచ్చిన జర్మన్ విమానాలమీద తమదేశపు యాంటిఎయిర్ క్రాఫ్టుతుపాకులు ప్రోలి చప్పుడుచేయగా బెల్జియన్‌లు తమమీద హిట్లర్ ఎత్తివచ్చాడనే సంగతిని తొలిసారి తెలుసుకున్నారు.

ఈదాడిలో జర్మన్‌లు తమ మెరుపుయుద్ధపు తీరు కొంత చూపినారు. విమానాలమీద పారచూట్‌లద్వారా ముఖ్యస్థలాల్లో జర్మన్ సైనికులు దిగేవారు. ఆదిగడము న్నూ ఆయాదేశీయుల దుస్తుల్లో.

అదే సమయంలో జర్మన్ సైనికులు సరిహద్దుల్నిదాటి ముందుకు చొరాయించుకు వచ్చేవారు. అదే తరుణంలో జర్మన్ విమానాలు రెక్కలుఅల్లార్చుకుంటూ, మారణసామగ్రిని రాల్చుకుంటూ ముందుకు సాగేవి.

ఈస్థితిలో బెల్జియమ్, హాలెండు దేశాల ప్రభుత్వాలు సహాయార్థం మిత్రమండలివారికి ప్రార్థనలు పంపాయి. ప్రార్థనలు పంపీ పంపడంలో మిత్రమండలివారు ఆదేశీయుల సహాయార్థం సైనికుల్ని పంపారు.

లగ్జెంబర్గు ప్రభుత్వం జర్మన్ దాడికి నిలిచి నిమిషమేనా నిలబడలేక పోయింది. కాగా ఆదేశ ప్రభుత్వం లగ్జెంబర్గు భూమిని వదిలిపోయింది.

ఈలోగా బెల్జియం విమానాలు బ్రిటన్, ఫ్రాన్సులమీద ఎగరడానికి ఆరంభించేశాయి; ఇంగ్లండులోని కాంటర్‌బరీ తీరాన్ని ఇంసిండియరీ బాంబుల్ని రాల్చాయి, లాయన్స ప్రాంతంలోవున్న విమానాశ్రయస్థానంమీద దాడిసాగించాయి.

నార్వేలో అపజయ ఫలితంగా ఇంగ్లండులో మంత్రివర్గంమారింది. చర్చిల్ క్రొత్తప్రధాని ఐనాడు. కొత్త మంత్రివర్గం హిట్లర్ హాలెండు, బెల్జియం దండయాత్రలకు విశ్రాంతిని పొందక తగుమైన రక్షణ ప్రయత్నాలు సాగించారు.

ఎంత సాగించినా హిట్లర్ విజృంభణ మానలేదు. మాస్ట్రిక్ అనేచోట ముఖ్యమైన వంతెన ఒకటి వుంది. హాలెండులోనికి బెల్జియం ఉత్తరభాగంలోనికి రావాలంటే ఆవంతెన ఎంతేనా అనుకూలిస్తుంది.

ఆవంతెనను పడగొట్టివేయడానికి ఒక ఆఫీసరుని నియమించారు. కాని దురదృష్టవశాత్తు ఆవంతెన పడగొట్టేపనిని సాగించకుండానే ఆ ఆఫీసరు బాంబుదెబ్బతిని మరణించాడు.

అందుచేత జర్మన్ సైనికులు ఆ వంతెనగుండా హాలెండులోకి, బెల్జి

యం ఉత్తరభాగంలోకి చొరాయించుకుని వచ్చారు.

అందులో బెల్జియం దేశపు తూర్పుభాగపు రక్షణలన్నీ నిరుపయోగమయ్యాయి. బెల్జియంలోని సుప్రసిద్ధమైన లీజ్ నగరం జర్మన్ ముట్టడికి పాత్రమైంది.

లీజ్ కోట వెంటనే జర్మన్ల వశంకాలేదు. ఐనా కొందరు జర్మన్ సైనికులు దానిని చుట్టు ముట్టడంచేత మిగిలిన సైనికులు ముందుకు చొరాయించుకుని పోగలిగారు.

తమ దేశపు తూర్పు రక్షణలు ఇట్లు భగ్నమైనాయి. లీజ్ కోట తమ చేతుల్లోనే వున్నా అది శత్రువులదాడిని నిలవరించేటందుకు ఉపయోగించేస్థితిలో లేదు. అందుమీద బెల్జియనులు మ్యూస్‌నది వెనుకకు చేరి నిలబడ్డారు.

ఈలోగా హాలెండుస్థితి క్లిష్టతరమైంది. జర్మన్ల దౌష్ట్యానికి తోడు మోసంకూడా జతచేయబడింది. హాలెండు, బ్రిటీష్, ఫ్రెంచి సైనికుల దుస్తులలో జర్మన్ పారచూట్ సైనికులు దిగి హాలెండులో అలజడికలిగించారు. మరి కొందరు ఫారచూట్ సైనికులు మతాధికారులుగా, కర్షకులుగా దిగుతూ వచ్చారు.

హాలెండు దేశీయులు తమ దేశ రక్షణకు అనువైనరీతిగా డైకులు తెరిచి నీటిని లోనికి రానిచ్చారు. కాని అప్పటికే హాలెండు సైనికుల వెనుకతట్టున జర్మన్ సైనికులు చేరారు.

రాటర్‌డామ్, హేగ్ విమానాశ్రయస్థానాలు తరుచు చేతులు మారేవి. రాయల్ ఎయిర్ ఫోర్సు వారు ఎంతసాయంచేసినా హాలెండుస్థితి నాలుగురోజుల్లో విషమించిపోయింది.

నార్వేలోవలెనే హాలెండులో కూడా జర్మన్‌విమానాలు ఆ దేశపు ఏలికమీద ప్రత్యేకమైన నిఘావుంచాయి.

అందుమీద ఆ దేశపు మంత్రులు తమ దేశపురాణికి ఇంగ్లండుకు పోయి తలదాచుకోవలసిందిగా సలహా ఇచ్చారు. అప్పుడు హాలెండు రాణి విల్‌హెల్మినా, ఆమెకూతురు జూలియానా, అల్లుడు ప్రిన్సుబెర్నార్డు, వారిపిల్లలు ఇంగ్లండు వెళ్ళిపోయారు.

రాటర్‌డామ్‌లో జర్మన్ ఫారచ్యూట్ సైనికులుదిగి దానిని ఆక్రమించుకున్నారు. జర్మన్ పదాతి సైన్యం వారిని కలుసుకోడానికిగాను హాలెండు మధ్యభాగాన్ని చీల్చుకుని ముందుకు పోయింది.

ముందుకుపోయిన జర్మన్ పదాతిసైన్యమూ, రాటర్‌డామ్‌లోని పారచూట్ సైనికులు ఎప్పుడైతే కలుసుకున్నారో అప్పుడు హాలెండుకు ఇకమీద ఆశలేదనే సంగతి స్పష్టమైంది.

కాగా హాలెండు సైనికులు జర్మన్‌సైనికులకు లొంగిపోయారు. ఈలోగుపాటు ఇంగ్లండులోవున్న హాలెండు ప్రభుత్వానికికాని, హాలెండు వలసలకుకాని, హాలెండు నావలకుకాని, హాలెండు దక్షిణభాగంలోని జీలాండుకుకాని వర్తించదని ప్రకటింపబడింది.

జీలాండులో ఇంకా యుద్ధంసాగుతూనేవుంది. మిత్రమండలిసేనలు హాలెండుసైనికులకు మద్దతు ఐనాయి. హాలెండు చేతనైనంతవరకు జర్మన్ దాడిని నిలవరించడం వల్ల ఈలోగా మిత్రమండలివారు కాలు చేయి కూడతీసుకోడానికి అవకాశం కలిగింది.

హాలెండులోస్థితి ఇట్లు విషాదాంతం కాగా బెల్జియంలో స్థితి మరింత తీవ్రమైంది.

జర్మన్‌లు రెండువేల టాంకులతో ముందుకు బయలుదేరారు. మిత్రమండలివారి విమానాలు ఈ టాంకు సేనలను గారించడానికి విశేషంగా ప్రయత్నించాయి.

ఐనా ఆటాంకుల పురోగమన వేగం తగ్గలేదు. సరికదా జర్మన్లు కొన్నితావులందు మ్యూస్‌నదిని కూడా దాటకలిగారు.

దాటకలగడమే కాదు. ముందుకు చొరబారిపోయి లోవెయిన్, బ్రుసెల్సు నగరాల్ని ఆక్రమించకలిగారు. బ్రుసెల్సునగరం బెల్జియంకు రాజధాని. తమ రాజధాని ఇట్లు జర్మన్‌లచేతుల్లోపడగా బెల్జియం ప్రభుత్వం తమ కార్యస్థానాన్ని సముద్రతీరాన్నివున్న ఆస్టెండుకు మార్చుకుంది.

ఇంకా దక్షిణాన్ని జర్మన్ సైనికులు సెడాన్ సెక్టర్‌లోకూడా బా

గా విజృంభించారు. ఫ్రెంచివారు జర్మన్ సరిహద్దుల్లో నిర్మించుకున్న దుర్భేద్యమైన మాగినోదుర్గ శ్రేణికి అనుబంధంగా సెడాన్ సెక్టర్లో కొత్తగా ఎక్స్టెన్షన్లు కట్టుకున్నారు.

ఆ ఎక్స్టెన్షన్లను భేదించి జర్మన్ సైనికులు పరాసుభూమిలో ప్రవేశింపగలిగారు. ప్రవేశించడమే కాదు ఫ్రాంసులోని రిథెల్ అనే ప్రదేశంవరకు కూడా చొరాయించుకుపోయారు.

ఇక బెల్జియంలో సంగతి. బెల్జియం ప్రభుత్వం ఆస్టెండ్ కు తరలిపోయినా మిత్రమండలివారి సైనికులు యాంట్వెర్ప్ వరకుగల షెల్డు భాగాన్ని పరిరక్షిస్తూనే వున్నారు.

ఫ్రాన్సు బెల్జియం సరిహద్దు పోరు ఘోరమైంది. జర్మన్ సైనికులు ఫ్రాంసులో కొంతదూరం దక్షిణాభిముఖంగా నడచారు. కాని అంతలో పశ్చిమాభిముఖులై ఇంగ్లీషు ఛానెల్ తీరాన్నివున్న ఫ్రెంచి రేవులపై దృష్టి కేంద్రీకరించారు

ఆ ఊపులో వారు అమీన్సు, అర్రాస్ పట్టణాల్ని పట్టుకున్నారు. కాని ఇంతలో ఫ్రెంచివారు అర్రాస్ పట్టణాన్ని తిరిగి తమ స్వాధీనం చేసుకోకలిగారు.

జర్మన్లు ఒకనాడు విజృంభించి ప్రదేశాన్ని ఆక్రమించుకోవడం, ఆ మరునాడు ఆప్రదేశంలో కట్టుదిట్టాలు చేసుకోవడం ఈమాదిరిగా చేశారు. మొత్తంమీద సముద్రతీరానికి చేరగలిగారు బొలోన్ అనే రేవుని పట్టుకోగలిగారు కేలె రేవుకోసం యుద్ధం సాగుతూవుంది. కేలె రేవునుంచి ఇంగ్లండులోని డోవర్ రేవుకు ఇరవై ఒక్క మైళ్ళే వుండడంచేత అక్కడ జర్మన్లు చేరితే అపాయకరమైన విషయమే.

ఈలోగా అక్కడ హాలెండులోని జీలాండులో జర్మన్ సైనికులు విజృంభించి దానిని స్వాధీనం చేసుకున్నారు. బెల్జియంలో జర్మన్లు మ్యూస్ నదిని దాటి రావడంచేత బెల్జియం సైనికులు షెల్డునది లోతట్టుకు వెనుకంజవేశారు.

పరిస్థితులు చాలా విషమంగా మారడంచేత వెయ్గాండ్ అనే వీరుని ఫ్రెంచివారు కొత్తసేనానిగా నియమించుకొన్నారు. ఇంగ్లండులో ఎడ్మండు ఐరన్సైడ్ కొత్తగా సేనాని ఐనాడు. బ్రిటిష్ ప్రభుత్వం కొత్త అధికారాలు సంగ్రహించుకొంది.

ఇన్ని రక్షణలు పుచ్చుకున్నా విశ్రాంతి కలిగేటట్లు బెల్జియంరాజు తన సైనికులతోసహా జర్మనీకి దాసోహమ్మన్నాడు.

ఇది మోసకృత్యమని ఫ్రెంచి ప్రధాని ప్రకటించాడు. ఇదమిద్ధమని వెంటనే చెప్పడానికి అవకాశంలేదని ఆంగ్లప్రధాని అన్నాడు. బెల్జియం మంత్రివర్గంమాత్రం తమ రాజును తీవ్రంగా నిరసిస్తూ అతడు రాజ్యార్హుడు కాడన్నది.

హిట్లర్ ఆజ్ఞమీద జర్మన్లు బెల్జియంరాజును అతని రాజధాని నగరమైన బ్రుసెల్సుకు రానిచ్చారు. అతనికి యుద్ధసైనికునికి తగిన గౌరవమర్యాదలు ఈయడానికి వారు తీర్మానించారు.

బెల్జియంరాజు లొంగిపోయినా హిట్లర్ చెయ్యి ఏమంత పైని పడలేదు. మే 30-వ తేదీ గురువారంనాడు వచ్చిన వార్తల ప్రకారం బెల్జియంలోని మిత్రమండలి సయినికులు ఉపాయంగా వెనుకంజవైచి ఫ్రెంచితీరాన్ని వున్న డన్కర్కు రేవుకి చేరి అక్కడనుంచి ఓడలమీద ఇంగ్లండు పోవడానికి సంకల్పించారు. ఆసంకల్పం సజావుగా సిద్ధించేటట్లే కనిపిస్తూవుంది.

ఉత్తరాన్ని కూడా మిత్రమండలివారికే జయలాభం ఒనగూడుతూవుంది. నార్వే ఉత్తరతీరంలోని నార్విక్ రేవు ఇంతకాలమూ జర్మన్ల చేతుల్లోవుంది. ఇప్పుడు అది మిత్రమండలివారిస్వాధీనమయింది. అందుతో మిత్రమండలివారికి స్వీడనుతో సంబంధం ఏర్పడింది.

ఇట్లు మిత్రమండలివారికి అనుకూల్యంమీద అనుకూల్యం ఏర్పడ్డంచూచి జర్మనులు విశేషంగా విజృంభిస్తున్నారని మే 31-వ తేదీ శుక్రవారంనాటి వార్తలు తెలుపుతున్నాయి.

Printed at the Andhrabhumi Printing Works, 36 Mukatal Street. Vepery P.O, Madras.
Editor & Publisher: Andra Seshagiri Rao. B.A.